WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 26 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 147
పేజీలు: 08 | వెల: రూ.2:00

తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ స్లీపర్ రైళ్లు..!

తెలుగు రాష్ట్రాలకు కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లు

రాబోతున్నాయ్. దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్లకు విశేష ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, కేంద్రం వీటి సేవలను మరింత విస్తరించేందుకుర రెడీ అయింది. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు దేశ ప్రజల అందుబాటులోకి రానున్నాయ్. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాలకు శుభవార్తగా, మొదటి విడతలోనే రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లకు గ్రీన్ సిగ్నల్

మిగతా 2 లో..

టీజీ ఈసెట్ ఫలితాలు విడుదల

విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి

తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టా రెడ్డి ఫలితాలు విడుదల చేశారు. వి టీజీ ఈసెట్ పరీక్ష మే 12న జరిగింది. 18,998 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పాలిటెక్నిక్,

మిగతా 2 లో..

పీసీసీ పదవుల భర్తీకి రంగం సిద్ధం!?

కేసీ వేణుగోపాల్‌తో సీఎం, పీసీసీ అధ్యక్షుడు భేటీ

పీసీసీ కార్యవర్గ కూర్పుపై గంటకు పైగా చర్చ

మంత్రివర్గ విస్తరణపైనా చర్చ!!



ఢిల్లీ లోథి రోడ్డులోని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై గంటకు పైగా చర్చించారు. ముందు నుంచి పీసీసీలో బాహుబలి(జంబో) కమిటీకి ప్రాధాన్యమిస్తారనే ప్రచారం జరిగినా.. తాజా భేటీ సందర్భంగా 10-15% కోత విధించాలని కేసీ వేణుగోపాల్ సూచించినట్లు తెలిసింది. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ల విషయంలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని ఆయన సూచించారని సమాచారం. ఇక తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కూడా దాదాపుగా ఓ కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. వారంరోజుల్లో మంత్రివర్గ విస్తరణతోపాటు.. పీసీసీ పదవుల భర్తీకి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలిసింది. కేసీ వేణుగోపాల్‌తో భేటీ సందర్భంగా కొత్తగా మంత్రివర్గంలో ఐదుగురికి చోటు కల్పించడంపై చర్చించినట్లు వర్గాలు చెబుతున్నాయి. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదేబాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఓ సామాజిక వర్గానికి సంబంధించిన పదవిపై మాత్రం సందిగ్ధత నెలకొన్నట్టు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది.

మిల్లా మ్యాగీ ఆరోపణలపై ప్రభుత్వం విచారణ

- షికాగోయల్ నేతృత్వంలో విచారణకు ఆదేశం
- మిల్లా మ్యాగీకి చేదు అనుభవంపై చింతిస్తున్నాం
- ఆరోపణలపై విచారణ చేపట్టాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిస్ వరల్డ్ 2025 పోటీలపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. సీనియర్ ఐపీఎస్ అధికారిణి షికా గోయల్, రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయి శ్రీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టింది. మిస్ వరల్డ్ కంటిస్టెంట్ లను అడిగి పోటీల నిర్వహణ తీరు, ఏమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా, మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ ఆరోపణల్లో ఏ మేరకు నిజం ఉందన్న వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. వీడియోలను సైతం రికార్డు చేస్తుండటం గమనార్హం. దేశ పరువు, ప్రతిష్టకు సంబంధించిన అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఏప్పటికప్పుడు విచారణ వివరాలను అడిగి తెలుసుకుంటున్నట్టు సమాచారం. కంటిస్టెంట్‌లతో పాటు మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ నుంచి సైతం పోటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లా మాగీ పాల్గొన్న డిన్నర్‌లో ఎవరెవరు పాల్గొన్నారు, ఆరోజు ఆమెతో కూర్చున్న వారి వివరాల వంటి వాటితో పాటు పూర్తి వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

మిగతా 2 లో..

దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు

దేశంలో మళ్లీ కొవిడ్-19 కేసులు కలకలం సృష్టిస్తున్నాయి. కరోనా కారణంగా శనివారం ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. కొవిడ్-19తో మహారాష్ట్రలోని థాణెలో 21 ఏళ్ల యువకుడు మృతి చెందగా, బెంగళూరులో 84 ఏళ్ల వృద్ధుడు

మిగతా 2 లో..

దిల్లీలో వర్షం బీభత్సం

ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం

- నీట మునిగిన కార్లు, బస్సులు
- హైదరాబాద్‌లోనూ కుండపోత వర్షం
- ఈదురుగాలులతో వాన బీభత్సం
- లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద
- విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు
- మరో మూడు రోజులు భారీ వర్షాలు!

దేశ రాజధాని దిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. వర్షానికి పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన కూడళ్లు జల దిగ్బంధంలో చిక్కుకుపోయాయి. అనేక ప్రాంతాల్లో రహదారులు నీటమునగడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ధౌలా కువాన్, సుబ్రోతో పార్క్, నానక్ పురాలో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దిల్లీ కంటొన్మెంట్ లోని లోతట్టు ప్రాంతాల్లో భారీగా వర్షం పడటంతో ఓ బస్సు, కారు వరద నీటిలో చిక్కుకుపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షానికి అక్బర్ రోడ్డు సమీపంలో చెట్లు నేలకొరిగాయి. ఈ కారణంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం

మిగతా 3 లో..

సైనిక దళాల పరాక్రమం అద్భుతం

ఆపరేషన్ సిందూర్ తో భారతీయుల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలతో భేటీ
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ సమావేశంలో తీర్మానం

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సైనిక దళాలు చూపిన పరాక్రమాన్ని, ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. దీనిని ప్రతిపాదించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని కొనియాడారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ సైనిక దళాలకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు, వారిని పెంచిపోషిస్తున్న వారికి గట్టి గుణపాఠం చెప్పినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో చేపట్టిన

మిగతా 2 లో..

కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం

- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక భేటీ
- కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం
- జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ కలకలం రేపుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోందని చర్చ మొదలైంది. మా మీద విమర్శలు తరువాత చేయండి, ముందు మీ కుటుంబంలో తలెత్తిన సంక్షోభమా.. లేక పార్టీలో తలెత్తిన సంక్షోభమా తేల్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేతలు, మంత్రులు హితవు పలికారు. ఈ క్రమంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు వెళ్లిన కేటీఆర్ తన తండ్రి కేసీఆర్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కవిత లేఖ, ఆమె అసంతృప్తి, బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీపై విమర్శలు చేయకపోవడం,

మిగతా 3 లో..

జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్!

- అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేసుకోవచ్చు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి

జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తేనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ విధానంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. మిగిలిన మరో 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. రోజుకు వంద, అంతకంటే ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటోంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేసి, మరింత మెరుగైన రీతిలో సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

మిగతా 3 లో..

4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్

- ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ
- ఆర్థికరంగంలో బాహుబలిగా మారుతోన్న భారత్

ప్రపంచాన్ని ఏలుతామంటున్న భారత్, ఇప్పుడు మరో మైలురాయిని చేరుకుంది. విశ్వగురుగా మారతామన్న ఇండియా, మరో మెట్టును చేరింది. 140 కోట్ల మంది ఆకాంక్షలకు అద్దం పడుతూ, ఇప్పుడు

మిగతా 3 లో..

సంపాదకీయం

ప్రకృతిని రక్షించుకోవాలి

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశుపక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు, ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశువులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరమార్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమరనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాధ్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి. ప్రకృతిని రక్షించుకోవాలి. అప్పుడే మానవమనుగడ సాగుతుంది.

జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ములకలపల్లి: మండలంలోని చౌటుగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ వీర్ల అంకమ్మతల్లి,నాగులమ్మ తల్లి,రాజు గొడుగులు జాతర మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ ఏస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం హారాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భగత్ సింగ్ చెందిన నల్లబెల్లి

వెంకటేశ్వర్లు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, ఊకె రవి, మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్, సత్యనారాయణ, తానం కృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్, ఏసుపాక వెంకటేశ్వర్లు, గడ్డం బాబు రావు, తమ్మీశెట్టి శ్రీను, మీడియం మహేష్, రవి, వాడే రాములు, శివ కృష్ణ, శివ, తాళ్ళ శ్రీను, కంపాటి సొందు, దేవస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సైనిక దళాల పారాక్రమం అద్భుతం

మొదటిపేజీ తరువాయి..

ఆపరేషన్ సిందూర్, జాతీయ కుల గణనపై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు జేపీ నడ్డా చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనికదళాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలను, పరాక్రమాన్ని ఈ సమావేశం ప్రశంసించినట్లు తెలిపారు.నీతీశ్ కుమార్ ప్రభుత్వం అందరికంటే ముందే చేసిన తీర్మానాన్ని దృష్టిలో పాల్గొన్నారు. టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు మినహా 19 ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు ఈ సమావేశానికి హాజరయ్యారు. వారిలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఉత్తర్ పదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, దిల్లీ సీఎం రేఖా గుప్తా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, బిహార్ వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందని ప్రధాని మన్ కీ బాత్‌లో తెలిపారు. మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని, దంతెవాడ ఆపరేషన్‌లో జవాన్లు ఎంతో సాహసం చూపారని మోదీ కొనియాడారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశ ప్రజలందరూ అనేక కుటుంబాలు దీనిని తమ జీవితాల్లో భాగంగా చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పుట్టిన పిల్లలకు సిందూర్ అని పేరు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనేక నగరాలు, గ్రామాలు, పట్టణాల్లో తిరంగ యాత్రలు నిర్వహించారు. సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా అనేక నగరాల నుంచి

ఉంచుకొని జాతీయ కులగణనపై తీర్మానం ఆమోదించాం. ప్రధాని మోదీ నిర్ణయాన్ని ప్రశంసించటంతోపాటు మద్దతు ఇవ్వాలని తీర్మానించాం. ఈ విషయాన్ని రాజకీయం చేయటం లేదని ఈ తీర్మానం ద్వారా స్పష్టంచేశాం. కానీ వంచిత, పీడిత, అణగారిన, దళితులు, వెనుకబడినవర్గాలను ప్రధాన స్రవంతిలోకి తేవటమే లక్ష్యం. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాలు ధైర్య సాహసాలు ప్రదర్శించాయని ప్రధాని మోదీ చెప్పారు. శరవేగంతో వికసిత్ భారత్ కోసం పనిచేయాలని, బలోపేతం కావటంతోపాటు సాధికారత సాధించటంపై దృష్టి సారించాలని ప్రధాని చెప్పారని జేపీ నడ్డా తెలిపారు. ఆదివారం ఒక్కరోజు జరిగే ఈ సమావేశంలో ప్రధాని మోదీతోపాటు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, నాగాలాండ్ సీఎం నెఫ్యూ రియో, మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా, త్రిపుర సీఎం మాణిక్ సాహా, అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ మాఝి, హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గోవా సీఎం ప్రమోద్ సావంత్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఉన్నారు. కాగా.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో సైన్యం చూపించిన ధైర్య సాహసాలకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నట్లు చెప్పారు. 122వ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. నక్సలిజానికి భావోద్వేగానికి గురయ్యారని తెలిపారు.'ఉగ్రవాదానికి వ్యతిరకేంగా చేసే పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సహాన్ని నింపింది. మన సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని తల ఎత్తుకునేలా చేసింది. కచ్చితత్వంతో పీవోజేకేలోని ఉగ్రవాద క్యాంపులపై సైన్యం జరిపిన దాడులు అద్భుతం. మొత్తం దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనేది ప్రతి భారతీయుడి సంకల్పం. మన రోజువారీ జీవితంలో సాధ్యమైనంత వరకు దేశంలోనే తయారైన వస్తువులను వాడాలి. ఇది కేవలం ఆర్థిక ఆత్మ నిర్భరత కోసం మాత్రమే కాదు. జాతి నిర్మాణంలో ఒక భావన లాంటింది' అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. మన సంకల్పం, ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనం. యువత ముందుకు వచ్చారు. కవితలు రాయడం, సంకల్ప గీతాలు పాడటం, పిల్లలు గొప్ప సందేశాలతో చిత్రాలను వేశారు' ప్రధాని మోదీ చెప్పారు. మరోవైపు మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దంతెవాడ ఆపరేషన్‌లో జవాన్లు చూపిన సాహసాన్ని ఆయన కొనియాడారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందని చెప్పారు. నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించామన్నారు. తెలంగాణలోని సంగారెడ్డి మహిళల గురించి ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ఆయన ప్రశంసించారు. ఇదిలా ఉండగా, ఎన్‌డీఏ మీటింగ్‌కు హాజరయిన సీఎంలు, డిప్యూటీ సీఎంలు, మంత్రులు అందరూ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ మాటాలను ఆలకించారు.

మిల్లా మ్యాగీ ఆరోపణలపై ప్రభుత్వం విచారణ

మొదటిపేజీ తరువాయి..

మిస్ ఇంగ్లండ్ కేవలం 8 రోజులు మాత్రమే ఇక్కడ ఉన్నారని, ఆమె ఆరోపణల నేపథ్యంలో కంటెస్టెంట్లతో మాట్లాడామని, ఎక్కడ తమకు ఇబ్బంది ఎదురుకాలేదని కంటెస్టెంట్ల చెప్పారని అన్నారు. చౌమహల్లా ప్యాలెస్ విందులో మిస్ ఇంగ్లండ్, మిస్ వేల్స్ ఒకే టేబుల్ వద్ద ఉన్నారని, అక్కడ ఎవరూ తమతో తప్పుగా ప్రవర్తించలేదని మిస్ వేల్స్ చెప్పారని, ఎక్కువ మంది సెల్ఫీల అడగడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారని పేర్కొన్నారు. మిస్ ఇంగ్లండ్ కూర్చున్న దగ్గర ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి కుటుంబంతో ఉన్నారని, ఆ సీనియర్ ఐఏఎస్ గురించి అందరికి తెలుసని, అలాంటి వ్యక్తి కాదని తెలిపారు. ఆరోపణలపై నిర్వాహకులు యూకేలో విచారణ జరుపుతున్నారని, మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై వార్త రాసిన టాబ్లెయిడ్‌కి ప్రాధాన్యత లేదని, ఈ నెల 31న జరిగే ఫైనల్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.హైదరాబాద్‌లో ఉన్న టైంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యాని మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణపై గౌరవం పెరిగిందని, అతిథ్యం బాగుందని మెచ్చుకుంటూనే తాము పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదని, ఇవేం పోటీలని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన ఆమె ఇంగ్లాండ్ చేరిన తరువాత చేసిన ఈ వ్యాఖ్యల్ని బ్రిటిష్ మీడియా ప్రచురించింది. ఈ కథనాలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ఖండించారు. ఆ వాదనలు నిరాధారమైనవని తెలిపారు. మిల్లా మ్యాగీ చేసిన సంచలన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మిస్ వరల్డ్ లాంటి అంతర్జాతీయ వేదికలపై మహిళల పట్ల వివక్షాపూరిత ఆలోచనలు ఉన్న వారిని, వ్యవస్థను ఎదిరించడానికి చాలా ధైర్యం కావాలన్నారు కేటీఆర్. ఈ విషయంలో ఇంగ్లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్ మిల్లా మ్యాగీ ఓ బలమైన మహిళగా నిలిచారు. మా తెలంగాణ రాష్ట్రంలో మీరు చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నందుకు మేం చింతిస్తున్నాం అన్నారు.

వాస్తవానికి తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నాయి. మా రాష్ట్రంలో మహిళలను పూజిస్తాం, గౌరవిస్తాం, వారి అభివృద్ధికి సమాన అవకాశాలను కల్పిస్తాం. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి ధీర వనితలు పుట్టింది మా తెలంగాణ మట్టిలోనే. దురదృష్టవశాత్తూ మీరు (మిల్లా మ్యాగీ) ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం నిజమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేది కాదు. . మీరు ఈ బాధ నుంచి త్వరగా రికవర్ కావాలని కోరుకుంటున్నాం. ఏ ఒక్క మహిళ, ఆడపిల్ల గానీ ఇలాంటి భయానక అనుభవాలను ఎదుర్కోకూడదని ఒక అమ్మాయి తండ్రిగా నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బాధితురాలిని విమర్శించడం, ఆమెను తప్పుగా చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అదే సమయంలో తెలంగాణలో తనకు జరిగిన చేదు అనుభవంపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ చేసిన పోస్ట్ హాట్ టాపిక్ అవుతోంది.తెలంగాణ ప్రభుత్వం పట్ల అందాల పోటీలో పాల్గొనేందుకు వచ్చి తిరిగి స్వదేశానికి వెళ్లిపోయిన మిస్ ఇంగ్లండ్ చేసిన సంచలన ఆరోపణలపై సీపీఐ నారాయణ స్పందించారు. వాస్తవానికి అందాల పోటీలు మంచివి కావు, ఆడవారిని కించపరిచే విధంగా ఈ పోటీలు ఉంటాయని చెప్పినందుకు కొందరు నాపై తీవ్ర విమర్శలు చేశారు. నేను ఎందుకు అలా మాట్లాడనో ఇప్పుడైనా అర్థమైందా అని సీపీఐ నారాయణ ప్రశ్నించారు.

దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన ఇద్దరికీ ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయని అధికారులు తెలిపారు. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, దిల్లీలో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. ఠాణెలో శనివారం కొత్తగా 8 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం మహారాష్ట్రలో 18 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయని అధికారులు చెప్పారు. వీరిలో 17 మంది తమ హోం క్వారంటైన్‌లో ఉండి చికిత్స తీసుకుంటున్నారని, ఒకరు మాత్రమే ఆస్పత్రిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నోయిడాకు చెందిన 55 ఏళ్ల మహిళకు కూడా కరోనా సోకింది. ప్రస్తుతం ఆమె హోం క్వారంటైన్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో కొత్తగా రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. అలాగే ఉత్తరాఖండ్‌లోనూ కరోనా కేసులు రెండు నమోదైనట్లు అధికారులు తెలిపారు. చార్‌ధామ్ యాత్ర సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఇక మే నెలలో ఇప్పటివరకు ఒక్క కేరళలో అత్యధికంగా 273 కొవిడ్ కేసులు వెలుగుచూశాయి. అటు దిల్లీలో 23 మందికి కరోనా సోకింది. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు కేసులు, తెలంగాణలో 1 కేసు నమోదయ్యాయి. అయితే, క్రియాశీలకంగా ఉన్న



కేసుల్లో రోగుల పరిస్థితి సాధారణంగా ఉందని అధికారులు చెబుతున్నారు. అందరూ ఇంటి దగ్గరే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కరోనా కేసులపై కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సమీక్షించారు. చాలా కేసుల్లో తీవ్రత అంతగా లేదని అధికారులు చెబుతున్నారు.కొత్తగా నమోదు అవుతున్న కేసుల్లో ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 అనే రెండు కొత్త కొవిడ్ సబ్ వేరియంట్లను భారత్‌లో గుర్తించామని ఇండియన్ సార్స్ కరోనా వైరస్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 కొవిడ్ సబ్ వేరియంట్‌కు చెందిన ఒక కేసు ఏప్రిల్‌లో తమిళనాడులో బయటపడగా, ఎల్ఎఫ్.7 కొవిడ్ సబ్ వేరియంట్‌కు చెందిన నాలుగు కేసులు మేలో గుజరాత్‌లో నమోదైనట్లు ఇన్సాకాగ్ తెలిపింది. చైనా సహా ఆసియాలోని పలుదేశాల్లో కరోనా కేసులు పెరగడానికి ఈ సబ్ వేరియంట్లే కారణమవుతున్నాయని పేర్కొంది. ఈ సబ్ వేరియంట్ల వల్ల దేశంలో నమోదవుతున్న కరోనా కేసుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి విశ్లేషిస్తున్నామని వెల్లడించింది.

తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ స్లీపర్ రైళ్లు..!

మొదటిపేజీ తరువాయి..

రాబోతున్నట్లు తెలిసింది.ప్రయాణ మార్గం: న్యూఢిల్లీ నుంచి సికింద్రాబాద్ మధ్య నడిచే ఈ వందే భారత్ స్లీపర్ రైలు ఆగ్రా క్యాంట్, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సి, నాగపూర్, బల్హార్షా, కాజిపేట్ జంక్షన్ స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుంది. సమయం: రాత్రి 8:50 గంటలకు న్యూఢిల్లీ నుంచి బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా బెంగళూరు వరకు ఈ వందే భారత్ స్లీపర్ రైలు సేవలు అందించనుంది.

ఇదే కాకుండా విజయవాడ నుంచి అయోధ్య, వారణాసి వంటి ప్రదేశాలకు వందే భారత్ సర్వీసులు ప్రారంభించే అవకాశముందని సంబంధిత అధికారుల వర్గాల ద్వారా తెలిసింది. వందే భారత్ రైళ్ల ద్వారా ముఖ్య నగరాలకు వేగవంతంగా ప్రయాణం చేసేందుకు వీలుఖుతుంది. అలానే.. ప్రయాణం కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. ఇంకా మరిన్ని మార్గాల్లో వందే భారత్ సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ రెండు సర్వీసులపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇవి మంచి ఉపయుక్తంగానే ఉంటాయని చెప్పాలి.

టీజీ ఈసెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

బీఎస్సీ మ్యాథ్స్ విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీ ఫార్మసీ, కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 12 న నిర్వహించిన ఈ సెట్ పరీక్షలో మొత్తం 18,998 మంది వీటికోసం పరీక్షలు రాసినట్లు బాలకృష్ణ రెడ్డి చెప్పారు. విడుదల చేసిన ఫలితాల్లో బీఎస్సీ మ్యాథ్స్‌లో మొదటి ర్యాంక్‌ను సంతోష్ కుమార్ సాధించారు. కెమికల్ ఇంజినీరింగ్ లో మొదటి ర్యాంక్ లెంక తేజ సాయికు రాగా, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్,

ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ మొదటి ర్యాంక్ కట్లే రేవతి ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంక్ కాసుల శ్రావణి. ఎలెక్ట్రానిక్స్, ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతూ గంటి కార్తిక్ మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంక్ తోట సుబ్రహ్మణ్యం సత్తా చాటారు. మైనింగ్ ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంక్ కుర్మా అక్షయ, ఫార్మసీలో తొలి ర్యాంక్ ఐలి చందనలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఓయు వీసీ కుమార్ మొలుగురం, ఆచార్య చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ ఏడాది కూడా ఈసెట్ పరీక్షను హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా పాలిటెక్నిక్ డిప్లామా, బీఎస్సీ (మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో నేరుగా రెండో ఏడాదిలో ప్రవేశాలు కల్పించనున్నారు.

మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుంది

ములకలపల్లి: అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారె ఆదినారాయణ ఆదివారం ములకలపల్లి మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రింగిరెడ్డిపల్లి గ్రామంలో గ్యాంగ్ వార్ యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, క్రీడాకారులలో స్నేహభావం, క్రమశిక్షణ పెంచడానికి ఇటువంటి పోటీలు కీలకమని పేర్కొన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, విద్య, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. గ్యాంగ్ వార్ యూత్ సంఘం యొక్క సామాజిక సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అనంతరం చౌతిగూడెం వద్ద నిర్మిస్తున్న చప్టా పనులను పరిశీలించి, వర్షాకాలం రాకముందే పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో

జరుగుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడింగ్ అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. రోడ్లపై ఎక్కడ మురుగునీరు నిలబకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

చౌటిగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ అంకమ్మ అమ్మవారి జాతరలో పాల్గొని భక్తులతో కలిసి తీర్థప్రసాదం స్వీకరించారు. వీకే రామవరంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన అరవింద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పూసుగూడెంలో రోడ్డు ప్రమాదం లో గాయపడిన నందు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు .మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, నాయకులు కారంసుధీర్ కుమార్, కీసర సమ్మయ్య, సున్నం సుధాకర్, కుంజా రవి, కోండ్రు భాస్కర్, కీసరి శ్రీను, మడకం చిరుమప్ప, గ్యాంగ్ వార్ యూత్ వాలీబాల్ టోర్నీ నిర్వాహకుడు కొండ్రు అనిల్, చౌటుగూడెం ఆలయ కమిటీ పూజారి కాక ఆదినారాయణ స్వామి, కాక లక్ష్మీ, శనగపాటి రవి, ఉమేష్ అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ ములకలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొడిమ వంశీ అడ్వకేట్ ఊకే రవి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సంస్కారం నేర్పాల్సింది ఇంట్లో ఉన్న పెద్దలే

మహబూబ్ నగర్: పిల్లలకు సంస్కారం నేర్పాల్సింది ఇంట్లో ఉన్న పెద్దలే అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ సౌజన్యంతో వందేమాతరం ఫౌండేషన్ శృతిలయ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమం స్థానిక మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులను తల్లిదండ్రులను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలను ఈవిధంగా విద్యార్థులకు పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మంచి ఏది. చెడు ఏది అని మనం నేర్పించకపోతే మన పిల్లలు వారి భవిష్యత్తును నష్టపోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.సెల్ ఫోన్ లకు మీ పిల్లలను దూరంగా ఉంచాలని టివి లు.సినిమాల ప్రభావంతో వారిపైన చెడు ప్రభావం పడే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మనం మన పిల్లలను కనిపెడుతూ ఉండాలి అని ఆయన చెప్పారు. మన పిల్లలను సరియైన మార్గంలో

పెట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు.నిర్వాహకులు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు

చేయాలని సూచించారు. ఎన్నో విదేశీ దండయాత్ర లను తట్టుకొని మన సంస్కృతి సాంప్రదాయాలు చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రతినిత్యం ప్రతి ఒక్కరూ ఏదేని ఒక దిన పత్రిక చదువడం అలవాటు చేసుకోవాలి అని సూచించారు.లక్షలు ఖర్చు చేసినా లభించనిది కేవలం దిన పత్రికలు చదవడం వల్ల పొందవచ్చు అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమైన జనరల్ నాలెడ్జ్ తోపాటు ప్రపంచ దేశ సమాచారం తెలుసుకోవచ్చు అని చెప్పారు.జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే దిన పత్రికలను చదువాలని.ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారందరూ కూడా దిన పత్రికలను చదివిన వారే ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు తప్పకుండా పాఠశాల లో పేరెంట్స్ మీటింగ్ కు పోవాలని.మీ పిల్లల యొక్క ప్రొగ్రెస్ ను ఎప్పటికిప్పుడు తెలుసుకోవాలని ఆయన చెప్పారు. సెలవులు ఎప్పుడూ వచ్చినా పిల్లలకు సాంప్రదాయ కళలను నేర్పించాలని ఆయన చెప్పారు. అవకాశాలు ఉన్నప్పుడు మన రాష్ట్రంలో ఉన్న దర్శనీయ దేవాలయాలు.ప్రదేశాలను సందర్శించి పిల్లలకు మన సంస్కృతిని సంప్రదాయాలను వారసత్వ సంపదలను తెలియజేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. గుండా మనోహర్. చిత్తరంజన్ దాస్ రమేష్ గురూజీ.రఘు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దిల్లీలో వర్ష బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

ఏర్పడింది.ప్రతికూల వాతవారణం వల్ల దిల్లీకి పలు విమానాల రాకపోకలకు ఆలస్యం అవుతోంది. దాదాపు 180కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది ఎయిర్‌పోర్టు. విమానాల సమయాలను సంబంధిత వెబ్‌సైట్లలో చెక్ చేసుకోవాలని సలహా ఇచ్చింది. అటు ఎయిరిండియా, ఇండిగో కూడా ప్రయాణికులను అప్రమత్తం చేశాయి. తాజా అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని చెప్పాయి. అంతకుముందు శనివారం అర్ధరాత్రి

కురిసిన వర్షానికి దిల్లీ నగరాన్ని విమానాశ్రయానికి అనుసంధానించే ప్రధాన అండర్‌పాస్ జలమయమైంది. ఫలితంగా డజన్ల కొద్దీ కార్లు, బస్సులు నీటమునిగాయి. ముఖ్యంగా రానున్న కొన్ని గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని అంచనా వేసింది. మరోవైపు రుతుపవనాల రాకతో కేరళలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల చెట్లు,విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రోడ్లన్నీ వరద నీటితో జలమయమవ్వగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే కాసర్‌గోడ్, కన్నూర్, కోజికోడ్, వయనాడ్, మలప్పురం జిల్లాల్లో అధికారులు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. వచ్చే నాలుగు రోజులు కేరళలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లు వదిలి రావద్దని సూచించింది. మహారాష్ట్ర, రాజస్థాన్‌లో కూడా వర్షాలు కురుస్తున్నాయి. కాగా నైరుతి రుతుపవనాల ఆగమనం ప్రభావం హైదరాబాద్‌పై తీవ్రంగా ఉంది. దాని కారణంగా రోజు వర్షాలు పడుతున్నాయి. తాజాగా శనివారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ జిల్లాల్లో వర్షం పడింది. ఈదురుగాలులతో కూడిన వాన బీభత్సం సృష్టిస్తోంది. భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం పూట కురవడంతో కొంత ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలులతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గాలివాన పడింది. జూబ్లీహిల్స్, పంజాగుట్ట, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, బేగంపేట, అమీర్‌పేట ప్రాంతాల్లో ఉరుములుమెరుపులతో భారీ వర్షం కుమ్మేసింది. లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద చేరింది. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు కొంత ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జేఎన్టీయూ, ప్రగతినగర్, మూసాపేట్, వై జంక్షన్, సుమిత్ర నగర్ పరిసర ప్రాంతాలలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నల్లటి మబ్బులు కమ్ముకున్న నిమిషాల్లోనే భారీ వర్షం పడింది. ఉదయం నుండి ఎండ తీవ్రతతో ఇబ్బంది పడ్డ ప్రజలు ఒక్కసారిగా వచ్చిన మార్పుతో ఉపశమనం పీల్చుకున్నారు. పలుచోట్ల వర్షం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, ఇందిరా పార్క్, రాంనగర్, చిక్కడపల్లి వివిధ ప్రాంతాల్లో కూడా వర్షం కురిసింది.జిల్లాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షం పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం నీటిపాలవుతోంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడుస్తుండడంతో రైతుల ఆరుగాల కష్టం వరదపాలైంది. ధాన్యం మొలకెత్తడంతో రైతులు కష్టం వృథా అయిపోతోంది.

ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు కొన్ని ప్రాంతాలకు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు మిజోరాంలోని కొన్ని ప్రాంతాలు, మణిపుర్, నాగాలాండ్‌లోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.మరట్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక వద్ద ఉన్న అల్పపీడనం ఇవాళ ఐఎస్‌టీ వద్ద కొనసాగుతోందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇది రాబోయే 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపునకు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. రాగల మూడు రోజులు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని, అలాగే ఈదురుగాలులలో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర సంచాలకులు వివరించారు.

కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

తనను నొప్పించిన, జైల్లో పెట్టి వేధించిన కమలం పార్టీకి ఎందుకు దగ్గరవుతున్నారనేలా కవిత లేఖలోని అంశాలపై చర్చించేందుకు కేసీఆర్, కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ అంశాలతో పాటు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు, బీఆర్ఎస్ పోరాట ఫలితంగా రాష్ట్ర అవతరణ అని నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సైతం వీరు చర్చించనున్నారని సమాచారం.ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇటీవల రాసిన లేఖ బహిర్గతమైంది. అమెరికా నుంచి తిరిగొచ్చిన ఆమె శంషాబాద్ ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ దేవుడన్నారు. కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పడం రాజకీయంగా కలకలం రేపింది. కవితకు పార్టీలో ప్రాధాన్యం తగ్గిందా, లేక తనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టించిన బీజేపీని బీఆర్ఎస్ ప్లీనరీలో ఏం అనలేదని ఆవేదన వ్యక్తం చేశారా అని చర్చ జరగుతోంది.బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, ఎవరైనా తమ పార్టీ అధినేత దృష్టికి తమ అభిప్రాయాలు తీసుకెళ్లే స్వేచ్ఛ ఉందన్నారు కేటీఆర్. పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖపై మీడియా అడిగిన ప్రశ్నపై కేటీఆర్ శనివారం స్పందించారు. గత ఎన్నికల్లో ఓటమి తరువాత పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో వరుస సమావేశాలు నిర్వహించి, వారి నుంచి అభిప్రాయాలు తీసుకున్నట్లు గుర్తుచేశారు. కొందరు నేతలు తమ అభిప్రాయాలను లేఖ ద్వారా తెలిపారని, మరికొందరు నేతలు చిట్టీలు రాసిచ్చి, వాటిని కేసీఆర్‌కు అందజేయాలని కోరినట్లు కేటీఆర్ తెలిపారు. తమ పార్టీలో అధినేత దృష్టికి విషయాలు తీసుకెళ్లేందుకు వ్యవస్థ ఉందని, నేతలు ఉన్నారని పేర్కొన్న కేటీఆర్.. కొన్ని విషయాలు అంతర్గతంగా మాట్లాడుకుంటేనే మంచిదని.. దానిపై అనవసర రాద్ధాంతం అవసరం లేదన్నారు. తెలంగాణకు పట్టిన శని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమని.. వాళ్ల నుంచి రాష్ట్ర ప్రజలకు పట్టిన పీడ వదిలించడమే బీఆర్ఎస్ ముందున్న ఏకైక లక్ష్యమన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జిషీటులో సీఎం రేవంత్ రెడ్డి పేరు చేర్చడం రాష్ట్ర ప్రజలకు అవమానకరం అన్నారు. పార్టీలో ఏ సమస్యా లేదని, కాంగ్రెస్, బీజేపీ దోస్తీని రాష్ట్ర ప్రజల ముందుంచడం తమ లక్ష్యమన్నారు. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్!

మొదటిపేజీ తరువాయి..

మొదటి దశలో స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించిన సర్కార్, ఆ దిశగా ఇప్పటికే కసరత్తును కొనసాగిస్తోంది. స్లాట్ విధానం అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఆస్తుల క్రయవిక్రయాలకు సమయం ఆదా అవడంతో పాటు అవినీతి రహితంగా, పారదర్శకత పెరగడంతో పాటు మెరుగైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎదురైన ఇబ్బందులను అధిగమించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టారు.స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత సులభతరమవుతుంది. ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1 గంటల 30 నిమిషాల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఆస్తుల క్రయవిక్రయదారులు స్లాట్ బుకింగ్ తర్వాత డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. వంద, అంతకంటే ఎక్కువ డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగే పటాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ తదితర చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్లతో పాటు సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు.నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లో హైదరాబాద్‌లోని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో తెలిసిపోయేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎవరైనా అధికారులు నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్

మొదటిపేజీ తరువాయి..

ఆర్థికరంగంలో బాహుబలిగా మారుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ క్రమంలోనే జపాన్‌ను అధిగమించింది ఇండియా. 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్ ఎదిగింది. నిన్నటి నీతిఆయోగ్ సమావేశంలో భారత ఆర్థికవృద్ధికి సంబంధించిన %×వీఖీ% గణాంకాలను నీతిఆయోగ్ %జఙూ% సుబ్రహ్మణ్యం వివరించారు. ఇప్పుడు ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థికవ్యవస్థల్లో అమెరికా, చైనా, జర్మనీ ఉన్నాయి. 2047కల్లా మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతామని ప్రధాని మోదీ చెబుతూ



వస్తున్నారు. ఇందుకు తగినట్లు నీతిఆయోగ్ సమావేశంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారు ప్రధాని మోదీ. ఆపిల్ ఫోన్ల తయారీ అమెరికాలోనే జరగాలన్న ఆ దేశ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు నీతిఆయోగ్ సీఈఓ స్పందించారు. సుంకాలు ఎంత విధిస్తారన్న దానిపై ఇంకా అనిశ్చిత నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారత్.. ఆపిల్ ఫోన్లను చౌకగా తయారు చేయగల దేశంగా ఉంటుందని సుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా, సెకండ్ రౌండ్ ఆఫ్ అసెట్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ను సిద్ధం చేస్తున్నామని, ఆగస్టులో దీనిని ప్రకటిస్తామని కూడా ఆయన చెప్పారు.

నేడు ప్రధాని మోదీ గుజరాత్ పర్యటన..!

రూ.82,950 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం!

ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా ప్రధాని మోదీ సోమవారం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. అక్కడ ఆయన భుజ్, దాహోద్, గాంధీనగర్‌లలో రూ.82,950 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు ఇంధనం, రైల్వేలు, నీటి సరఫరా, పట్టణాభివృద్ధి, రోడ్డు, ఓడరేవు మౌలిక సదుపాయాలు, పర్యాటకం, సాంస్కృతిక ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఉన్నాయి. గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటనలో మే 26న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటగా భుజ్‌లో రూ.53,414 కోట్ల విలువైన పనులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 33 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం. శంకుస్థాపన చేయడం ద్వారా రాష్ట్రానికి బహుమతులు అందజేయనున్నారు.వీటిలో సౌర విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ ప్రసార మార్గాలు, ఓడరేవుల ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, మతపరమైన ప్రదేశాలలో సౌకర్యాల అభివృద్ధి ఉన్నాయి. జామ్‌నగర్‌లో 220/66 కెవి బాబర్జర్ సబ్‌స్టేషన్, మోర్బిలో 11 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్, కచ్‌లో 10, 35 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లు, బాబర్జర్‌లో 210 మెగావాట్ల సోలార్ పివి ప్రాజెక్ట్‌లను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు.

దాహోద్‌లో 24,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. దీనితో పాటు గాంధీధామ్‌లోని డిపిఎ పరిపాలనా కార్యాలయం, మాతా న మధ్, ఖట్లా భవానీ, జాదు కుండ్ వంటి సాంస్కృతిక, మతపరమైన ప్రదేశాలలో పర్యాటక సంబంధిత అభివృద్ధి పనులు కూడా

ప్రారంభించబడతాయి. ఖావ్డా పునరుత్పాదక ఇంధన రంగం నుండి విద్యుత్ ప్రసారం కోసం 800 కెవి హెచ్‌విడిసి ప్రాజెక్ట్, గాంధీధామ్‌లో తుఫాను నిరోధక భూగర్భ పంపిణీ నెట్‌వర్క్, కాండ్లాలో 10 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. మే 26న ప్రధానమంత్రి దాహోద్‌లోని ఖరోడ్‌లో రూ.24,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.వీటిలో అత్యంత ముఖ్యమైనది లోకోమోటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ షాప్-రోలింగ్ స్టాక్ వర్క్‌షాప్, దీని ఖర్చు రూ. 21,405 కోట్లు, ఇందులో దేశంలోనే మొట్టమొదటి 9000 %ఎూ% లోకోమోటివ్ ఇంజిన్ కూడా ఉంది. దీనితో పాటు, ఆనంద్-గోద్రా, మెహ్సానా-పాలన్‌పూర్, రాజ్‌కోట్-హద్మతియా రైల్వే లైన్ల డబ్లింగ్, విద్యుదీకరణ వంటి పనులను కూడా అంకితం చేస్తారు. దాహోద్, మహిసాగర్ జిల్లాల్లో స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి రూ.181 కోట్ల విలువైన నాలుగు నీటి సరఫరా పథకాలను ప్రారంభించనున్నారు, దీని వలన 193 గ్రామాలు, ఒక పట్టణంలోని 4.62 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.దాహోద్ స్మార్ట్ సిటీ మిషన్ కింద రూ.233 కోట్ల వ్యయంతో గిరిజన మ్యూజియం, మున్సిపల్ కార్పొరేషన్ భవనం, ఇతర సౌకర్యాలను కూడా ప్రారంభించనున్నారు. పర్యటనలో రెండవ రోజు, మే 27న, ప్రధానమంత్రి గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఇందులో పట్టణ మౌలిక సదుపాయాలు, రోడ్డు నిర్మాణం, గృహ ప్రాజెక్టులు ఉన్నాయి. వడోదర జిల్లాలో అమృత్-2 పథకం కింద రూ.581 కోట్లు, రూ.26 కోట్లతో నాలుగు లేన్ల రోడ్లు, వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

భారీ వృక్షం పడి ఐదు గంటలు ట్రాఫిక్ జామ్

టేకులపల్లి,

సీతారాంపురం గ్రామ సమీపన భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడి

కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారిపై ఐదు గంటల భారీ ట్రాఫిక్ జామ్ అయినది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు భారీ వృక్షానికి నిప్పు పెట్టి మొదలు బాగా మొత్తం కాలిపోవడం వలన కొమ్మల బరువుకి రోడ్డుకి అడ్డంగా పడిపోవడం జరిగింది. ఇట్టి భారీ వృక్షాన్ని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై ఏ.రాజేందర్ పోలీస్ సిబ్బంది. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మిషన్ కట్టర్ సేవియా, జేసీబీ సహాయంతో రోడ్డుకి ఇరువైపులా చెట్లు కొమ్మలను నెట్టివేసి భారీ ట్రాఫిక్ జామును క్లియర్ చేశారు.

డాక్టర్ నిర్లక్ష్యానికి బాలింత మృతి

- సరైన వైద్యం అందక మగ బిడ్డకు జన్మనిచ్చి మృతి చెందిన తల్లి
- ఆందోళనకు దిగిన బంధుమిత్రులు

కోదాడ మే 25 (సాక్ష్యం)

డాక్టర్ నిర్లక్ష్యానికి సరైన వైద్యం అందక పట్టణానికి చెందిన ఓ బాలింత మృతి చెందిన ఘటన కోదాడ పట్టణంలోని శ్రీ తిరుమల ప్రైవేట్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బంధుమిత్రులు తెలిపిన వివరాల ప్రకారం... కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ కుమార్తె హిమబిందు ను నల్గొండకు



చెందిన వ్యక్తి కి వివాహం చేశారు. హిమబిందు మొదటి కాన్పు కోదాడలోని తిరుమల ఆసుపత్రిలో జరగడంతో, రెండో కాన్పు కోసం కూడా ఆమెను తిరుమల హాస్పిటల్ కు శనివారం అడ్మిట్ చేశారు. అదే రోజు సాయంత్రం ఐసీయూలో నార్మల్ డెలివరీ చేయడంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఐసీయూలో ఉన్న హిమబిందును బయటకు తీసుకొనిరాకుండా ఉంచడంతో కుటుంబ సభ్యులు చూపించాలని పట్టుబడ్డారు. కొద్దిసేపటి తర్వాత చూపిస్తాం వైద్యం నడుస్తుందంటూ హైడ్రామా మొదలుపెట్టారు. కొద్దిసేపటి తర్వాత వైద్యులు మృతి చెందినట్లుగా తెలపడంతో బంధువులు ఆగ్రహించి అసలేం జరిగిందని,ఆసుపత్రి వైద్యులను,సిబ్బందిని నిలదీశారు. నార్మల్ డెలివరీ అయిన తర్వాత బాబుకు జన్మనిచ్చి ఎలా చనిపోయిందంటూ ఆసుపత్రి వారిని అడిగిన సమాధానం చెప్పలేదు. కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేయాలని కోరినప్పటికీ పట్టించుకోకుండా ఉదయం ఐదు గంటలకు అడ్మిట్ అయిన గర్భిణీ హిమబిందు సాయంత్రం వరకు ఉంచి నార్మల్ డెలివరీ కోసం ఉంచారని, దీంతో డెలివరీ అయినప్పుడు తీవ్ర రక్తస్రావమై చనిపోయిందని బంధువుల ఆరోపిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే చనిపోయిందని వారు ఆందోళన దిగారు.

ఉన్నత స్థానంలో ఉన్న తనపై కుట్రతోనే ఆరోపణలు

విలేకరుల సమావేశంలో డాక్టర్ దశరథ

కోదాడ మే 25 (సాక్ష్యం)

ఉన్నత స్థానంలో ఉన్న తన పరువు ప్రతిష్టలను భంగం కలిగించేందుకు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నారని కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ

తండ నుండి కనికరం లేని దశరథ కరుణించు అనే శీర్షికతో ఆదివారం ఓ పత్రికలో ప్రచురితమైన వార్తను ఖండిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తావుర్య సవతి తల్లి బుజ్జమ్మ లను తాను అన్ని రకాలుగా చూసుకుంటున్నానని అన్నారు. తన బావ లకావత్ సైదా ఉన్నత స్థానంలో ఉన్న తనపై ఈర్ష్యద్వేషాలతో తల్లిదండ్రులతో ఈ ఆరోపణలు చేయించాడు అన్నారు. నేను దుబ్బ తండాలో ఎవరి భూములు అమ్ముకోలేదని తన కష్టార్జితంతో సంపాదించిన భూమిని మాత్రమే అమ్ముకున్నానని అన్నారు. కుటుంబ సభ్యుల అభివృద్ధికి ఎంతో తోడ్పడును అందించానన్నారు. అందరూ తల్లిదండ్రుల మాదిరిగానే తన పిల్లలను చదివించడం మూలంగానే డాక్టర్లు అయ్యారని ఎవరికి అన్యాయం చేసి తాను ఉన్నత స్థాయికి ఎదగలేదన్నారు. ప్రస్తుతం తన తండ్రితో ఆరోపణలు చేయించిన తన పిన్ని బుజ్జమ్మ సొంత తల్లి కాదని అయినా నేను ఏనాడు సవతి తల్లి ఉద్దేశంతో చూడలేదని కన్న తల్లిగానే భావించానని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన నేను గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుకొని అనేక కష్టాలు పడి డాక్టర్ కోర్సు పూర్తి చేసి నేడు ఈ ఉన్నత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తల్లిదండ్రులు అంటే గౌరవమే అని ఇప్పటికైనా తన తల్లిదండ్రులు వస్తే వారి సంరక్షణ బాధ్యతగా భావించి చూసుకుంటానన్నారు. సమాజంలో నన్ను ద్రోహిగా చిత్రీకరించే విధంగా ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా అన్నారు. వాస్తవాలపై దుబ్బ తండాలో సైతం విచారణకు సిద్ధమేనని వెల్లడించారు.

సరస్వతి నది పుష్కరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జీ ఝాన్సీరెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమైన సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానం,ముక్తీశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.అందులో భాగంగానే ఆదివారం రోజునపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసి ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు.

మనుషుల ప్రాణాలను తీసే ఉగ్రవాద చర్యలను వ్యతిరేకించాలి

టీఎస్ డిఎఫ్ రాష్ట్ర బాధ్యులు నైనాల గోవర్ధన్ విజయ్ కుమార్

వరంగల్ మే25(సాక్ష్యం న్యూస్) : అకారణంగా దేశ పౌరుల ప్రాణాలను తీసే ఉగ్రవాద చర్యలను తీవ్రంగా

ఖండిస్తూ ఎదుర్కోవాలని ఉగ్రవాద చర్యలను, ఉగ్రవాద చర్యల్లో ప్రాణాలు కోల్పోయిన పౌరుల జీవితాలను తమ స్వార్థ రాజకీయాల కోసం ఉపయోగించుకునే పాలకుల కుట్రలను బట్టబయలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టి ఎస్ డి ఎఫ్) రాష్ట్ర బాధ్యులు నైనాల గోవర్ధన్ గుర్రం విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఓంకార్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టిఎస్డిఎఫ్) ఆధ్వర్యంలో ఎంసిపిఐ(యు), న్యూ డెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్), న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) రైతు ప్రజాసంఘాల సంయుక్త సమావేశం ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పహెల్గాంలో పర్యటకులపై విచక్షణారహితంగా ఉగ్రవాదులు జరిపిన దాడి హేయనీయమైనదని ఉగ్రవాదుల దాడులను పాకిస్తాన్ కుట్రలను అడ్డుకోవలసిన కేంద్ర ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా భారత పౌరులను చీల్చే విధంగా చర్యలు చేపట్టడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పర్యాటకులకు తగిన భద్రత కల్పించడంలో విఫలమైన కేంద్రం పాకిస్తాన్ పై దాడి చేసి ఎంతో సాధించామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పౌరుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని మనిషిని మనిషి చంపుకుని దోచుకునే విధానాలకు స్వస్తి చెప్పి మనుషుల మధ్య మానవత్వాన్ని సామరస్యతను మేల్కొల్పే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ క్రమంలో ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు పాలకులను మేల్కొల్పేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగా జూన్ 14వ తేదీన వరంగల్ నగరంలో భారీ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశాన్ని రక్షించుకునేందుకు సమానత్వాన్ని పొందేందుకు ప్రజలు ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నుంచి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్, సిపిఐ ఎంఎల్ నుంచి మోడం మల్లేశం, న్యూ డెమోక్రసీ నుంచి రాచర్ల బాలరాజు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్, చంద్రన్న వర్గం నుంచి నున్న అప్పారావు మొగిలి ప్రతాపరెడ్డి, ఇనాం నుంచి జుబేర్ మహమ్మద్, కాజా అస్లం, ఎంయుడిఎం నుంచి అబ్దుల్ సుభాన్ రైతు సంఘం నుంచి సోమిడి శ్రీనివాస్, ఊరటి హంసల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ ర్యాంకరును సత్కరించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

హన్మకొండలోని ప్రొద్దుటూరు

కన్వెన్షన్ హాల్లో యూపీఎస్సీ 2024 పరీక్షలో ఇండియా 46వ ర్యాంకు సాధించి ఐపీఎస్ అధికారిగా ఎంపికైన చిరంజీవి రావుల జయసింహ రెడ్డి గారిని ఘనంగా ఆదివారం రోజునసత్కరించినకార్యక్రమం నిర్వహించబడింది. ఈసన్మాన సభకు పలువురు ప్రముఖులు, బంధువులు, మిత్రులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జయసింహ రెడ్డిని సాలువతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ, జయసింహ రెడ్డి వంటి ప్రతిభావంతులు గ్రామీణ ప్రాంతాల నుంచే వచ్చి దేశానికి సేవ చేయడం గర్వకారణం.

ఇలాంటి యువతే భవిష్యత్ భారత్‌ను నిర్మించగలగుతుంది. ఆయన విజయానికి ఆదర్శంగా నిలిచేలా మరిన్ని యువతరం ప్రేరణ పొందాలి, అని పేర్కొన్నారు.జయసింహ రెడ్డి తన ప్రసంగంలో, యూపీఎస్సీ ప్రయాణంలో ఎదురైన సవాళ్లను, సాధించిన విజయాన్ని, తల్లిదండ్రుల, మెంటర్ల, మిత్రుల సహకారాన్ని గుర్తు చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయం ఒక్కరికి చెందిందికాదు, ఇది సామూహిక కృషి ఫలమని చెప్పారు. సన్మాన కార్యక్రమం అనంతరం జయసింహ రెడ్డి ఐపీఎస్ గారితో కలిసి యువత సెల్ఫీలు తీసుకుంటూ, సందేశాలు వినేందుకు ఆసక్తి చూపించారు. ఈ వేడుక హన్మకొండలో ఒక స్ఫూర్తిదాయకమైన సంధర్భంగా నిలిచింది. యువతలో యూపీ ఎస్సీ పరీక్షలపై ఆసక్తి పెంచేలా, లక్ష్య సాధనలో నిబద్ధత ఏవిధంగా ఉండాలో ఈ కార్యక్రమం స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

తొర్రూరు మండలం మడిపెల్లి

గ్రామంలో ఆదివారం రోజున నిర్వహించిన ఘన కార్యక్రమంలో భారత రాజ్యాంగ శిల్పి, మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామ ప్రజలు, యువత, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జీవితాన్ని, సిద్ధాంతాలను మనం స్మరించుకునే సందర్భం ఇది. ఆయన అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన విలువల బాటలోనే మనం నడవాలి, అని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపించిన దారిలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన సమానత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు..ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఉండేలా చేయడం ద్వారా యువతలో చైతన్యం పెరుగుతుంది.

ఆయన ఆశయాలను తెలుసుకునేలా మారుతుంది. ఇది కేవలం ఒక విగ్రహ ఆవిష్కరణ కాదు %-% ఇది భావజాలానికి, సమానత్వం కోసం జరిగిన పోరాటానికి గౌరవం అర్పించిన ఘనకార్యం, అని యశస్విని రెడ్డి గారు వివరించారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువతలో నాటేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మడిపెల్లి గ్రామానికి గర్వకారణం. ఆయన జీవితాన్నే ఒక ఉద్యమంగా మలచిన గొప్ప నాయకుడు. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు, అవకాశం %-% ఇవన్నీ ఆయన బలమైన చట్టాల ఫలితం, అని అన్నారు. ప్రభుత్వ పథకాలను అందరికీ సమానంగా అందించాలన్నదే మా లక్ష్యం. అంబేద్కర్ చూపిన మార్గం అనుసరిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. మహిళలు, దళితులు, అణగారిన వర్గాలు అన్ని రంగాలలో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఇందుకు మార్గదర్శిగా అంబేద్కర్ జీవితం నిలుస్తుంది, అని ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామస్థులు పెద్దఎత్తున ఎర్రజెండాలు, డప్పులు, కలశాలతో ఎమ్మెల్యేలను స్వాగతించి, సందడి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ యువతను, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు..

తెలంగాణ గడ్డ పై విదేశీ కన్నీటికీ కాంగ్రెసే కారణం : జై స్వరాజ్ పార్టీ

- " మిస్ వరల్డ్ " బాధ్యుల పై చర్యలేవి సీఎం రేవంత్ :
- కాసాని శ్రీనివాసరావు గౌడ
- మహిళా కంటెస్టెంట్ కన్నీరు పెట్టుకోవడం తెలంగాణకు సరిదన్నారు..!
- ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి కు జై స్వరాజ్ పార్టీ డిమాండ్...

బ్యూరో ఇంచార్జీ (పి.సురేష్), సాక్ష్యం:

రాష్ట్రంలో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా బ్రిటన్ దేశానికి చెందిన కంటెస్టెంట్ పోటీ నుంచి తప్పుకోవడమే కాకుండా నిర్వాహకుల పై తీవ్ర ఆరోపణలు చేసిన కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్ చేశారు. ఇలాంటి

కార్యక్రమాల వల్ల తెలంగాణా రాష్ట్రానికి మంచి పేరు రావాల్సింది పోయి ఇదేం పేరు సీఎం రేవంత్ రెడ్డి అంటూ కె.ఎస్.ఆర్ .గౌడ ఆదివారం నాడు జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన సీఎం రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో భాగంగానే ఆయన మాట్లాడుతూ కొంత మంది రాజకీయ నాయకులు,మంత్రులు, నిర్వాహకుల పై పలు ఆరోపణలు ఎదుర్కొంటుండడం పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని,నిజానిజాలను సమాజానికి వెల్లడించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. "యత్ర నార్యంతు పూజ్యతే తత్ర రమంతే దేవతః" ఇది భారత ధర్మమని,ఆ మహిళా కంటెస్టెంట్ కన్నీరు పెట్టుకోవడం తెలంగాణ రాష్ట్రానికి చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. అంతఃకరణ శుద్ధి కొరవడిన నీతిమాలిన కొందరు స్పాన్సర్లు,బుద్ధి లేని మరికొందరు ప్రభుత్వ బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుని తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డిని జై స్వరాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాసాని శ్రీనివాసరావు గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జై స్వరాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సాక్ష్యం(పాపన్నపేట, 25 మే)

16 ఏళ్ల క్రితం కలిసి చదివారు. ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడిపారు. 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకచోట కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు

వేసుకున్నారు. వివరాల్లోకి వెళితే పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008- 2009 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాడు విద్యాబోధన చేసిన గురువులను ఆహ్వానించి వారిని అత్యంత గౌరవంగా శాలువాలతో సత్కరించి వారి నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు వారి వారి గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను ఒకరితో మరొకరు పంచుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ సహపంక్తి భోజనం చేశారు. రోజంతా ఆనందంగా గడిపిన వారు మాట్లాడుతూ చిన్నప్పటి స్నేహితులందరం ఒకచోట కలిసి రోజంతా గడపడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, శివరాజ్, సంతోష్ కుమార్, సీతారాములు, పిఈటి మధు, సల్మాన్ రాజ్, పెంటయ్య, విమల మరియు పూర్వ విద్యార్థులు రేవతి, దివ్య, రజిత, అర్చన, శ్రీలత,సతీష్ కుమార్,సద్దాం హుస్సేన్, నవీన్ రెడ్డి, ముజీబ్, ఇమ్రాన్, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

మడిపెల్లిలో ఘనగా బొడ్రాయి, బోనాల పండుగ

పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

తొర్రురు మండలం మడిపెల్లి గ్రామంలో ఆదివారం రోజున బొడ్రాయి, బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ

వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా ఈ వేడుకల్లో పాల్గొని మహిళలతో మాట్లాడారు.ఎబోనాల సందర్భంగా గ్రామ యువత, మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు ఎత్తి ఊరేగింపు నిర్వహించారు. డప్పుల మేళం, జానపద కళలతో గ్రామమంతా ఉత్సాహంగా మారిపోయింది. పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువత, మహిళలు పాల్గొని పండుగను విజయవంతంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సవ వాతావరణం నెలకొంది.

టీజేఎఫ్ రజతోత్స వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

కోదాడ మే 25 (సాక్ష్యం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కీలక పాత్ర పోషించిందని టి యు డబ్ల్యూ జె 143 జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు ఆదివారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 31న హైదరాబాదులో నిర్వహించనున్న టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంక వెంకటరత్నం, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి సురేష్ ,రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జూలూరి వీరభద్రం అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ శివదాసు శ్రీహరి, నాయిని మల్లయ్య, ఆలూరి చరణ్ ,వేజెండ్ల శివనాగు, తునిగర్ సైదులు, నేలమరి శ్రీకాంత్, చలిగంటి రంగా, శ్రీరామ్ రవికుమార్ ,గంగిరెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం అంజి అమరబోయిన వీరబాబు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం టిఆర్‌జిఎస్ ఉమ్మడి
నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీను నాయక్

మిర్యాలగూడ డివిజన్ మే 25 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా దామరచర్ల మండలం మంగల్ దుబ్బ తండాకు చెందిన ధీరవతు శీను నాయక్ ను టీ ఆర్ జె ఎస్ అధ్యక్షుడిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా టి ఆర్ జి ఎస్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గిరిజన సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు నిర్వహిస్తూ సంఘం బలోపేతం కు ముందుకు కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని అదే విధంగా ఈ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాష గుర్తించాలి తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి గిరిజన గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం ముందుకు సాగాలని అనేక అంశాలపై అధ్యయనం చేసి గిరిజన ఉద్యమానికి బలోపేతం కోసం కృషి చేస్తానని వారు పేర్కొన్నారు నా ఎన్నుకకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపన అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్ ఆంబోతు వెంకన్న నాయక్ జవహర్ నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

ప్రశాంతంగా జిల్లాలో గ్రామ పాలన అధికారి పరీక్ష
– డిఆర్ఓ భుజంగరావు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 25 మే ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన. గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పగడబ్బందిగా నిర్వహించినట్టు తెలిపారు. డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షకు 104 పరీక్ష రాయాల్సి ఉండగా 79 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 25 మంది అనివార్య కారణాలవల్ల అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని చెప్పారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని చెప్పారు. ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. మొత్తం 104 మంది అభ్యర్థులకు గాను 79 మంది హాజరైనారని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి,కలెక్టరేట్ ఏవో యూనస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

"దివ్యాంగుడికి బ్యాటరి ట్రై సైకిల్ పంపిణీ"
– ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే గొప్పవి

సాక్ష్యం న్యూస్ మే 25 దంతాలపల్లి ప్రతినిధి అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు యువ కవి పున్నమి వెన్నెల ఫేం డి హబ్ ప్రాజెక్ట్ మేనేజర్..చిర్ర సతీష్ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రములో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు యువ కవి పున్నమి వెన్నెల ఫేం చిర్ర సతీష్, నేను సైతం యూత్ అధ్యక్షుడు కొక్కు ఓంకార్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఫౌండేషన్ హైద్రాబాద్ వారి సహకారంతో దంతాలపల్లి కి చెందిన దివ్యాంగుడు దాసరి ఉపేందర్ కి బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ చేశారు.దంతాలపల్లి కి చెందిన దాసరి ఉపేందర్ పుట్టుకతోనే రెండు కాళ్లు చచ్చుబడి పోయి నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో చిర్ర సతీష్ వెంటనే స్పందించి స్ఫూర్తి ఫౌండేషన్ హైద్రాబాద్ వారికి తెలియచేయడంతో వారు వెంటనే మానవతా దృక్పథంతో ముళ్లపూడి రమేష్ శిరీష కుమారుడు ముళ్లపూడి అభిరామ్ పదవ పుట్టిన రోజు సందర్భంగా బ్యాటరీ ట్రై సైకిల్ అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు యువ కవి పున్నమి వెన్నెల ఫేం చిర్ర సతీష్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే గొప్పవి మానవ సేవయే మాధవ సేవ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్నదో పెద్దదో తోచినంత సహాయం చేయడానికి అందరూ ముందుకు రావాలని ప్రతి ఒక్కరు సమాజ సేవ ను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, యాకయ్య, ఝాన్సీ, మల్లయ్య, పద్మ, సునీత లక్ష్మీ, కోటమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న జరిగే ఆటో ఆకలి కేకల
మహాసభను విజయవంతంచేద్దాం

సాక్ష్యం (మెదక్ ప్రతినిధి మే 25) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి 2023 ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మెదక్ లో గోడ పత్రికల విడుదల చేయడం జరిగింది . మే 27న జరిగే హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభలో అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొని ఆటో డ్రైవర్ రా ఐక్యతను చాటాలని కోరుతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం తమ మొండి వైఖరిని మార్చుకొని ఆటో డ్రైవర్ లా సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో నాన్ పొలిటికల్ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్ ఉపాధ్యక్షులు రాకేష్ గో స్వామి, మెదక్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ గారు ఖలీల్. అబ్దుల్ మతిన్ రహమత్ అలీ షాకీర్ రహమత్ మహబూబ్ సాకలి ప్రవీణ్ రాకేష్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రైతులకు జీలుగ,
జనుము విత్తనాలు అందుబాటు
– జిల్లా వ్యవసాయ అధికారి వినయ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 25 మే పచ్చిరొట్ట విత్తనాలపై జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు 15 వేల క్వింటాల జనము , 30, వేల క్వింటాల జీలుగు విత్తనాలకు సరఫరాకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం మెదక్ జిల్లాకు 15 వందల క్వింటాల జనము, 05 వేల క్వింటాల జీలుగు విత్తనాలు ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉంచామన్నారు. వరి నాట్లు ఎక్కడైతే ముందు జరుగుతాయో ఆ మండలాల్లో ప్రాథమిక సహకార సంఘాలు, రైతు ఆగ్రోస్ కేంద్రాల వద్ద పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మిగతా మండలాలకు నాలుగు రోజుల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. నేలకు, పంటకు మేలు చేసే పచ్చిరొట్ట ఎరువును తయారు చేసేందుకు ప్రభుత్వం జీలుగ విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేస్తూ వస్తున్నది. పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ఉన్న రైతుకు మాత్రం 50 శాతం వరకు సబ్సిడీపై అందుతుందన్నారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంచే దిశగా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు ఎత్తివేస్తే పోరాటం తప్పదు
గురుకుల కళాశాలలు ఎత్తివేస్తే దళిత విద్యార్థులకు తీవ్ర నష్టం
బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు వెంటనే చెల్లించాలి
– కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్

నారాయణఖేడ్ మే 25(సాక్ష్యం న్యూస్) సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ కళాశాలలు వేస్తే పోరాటం తప్పదని బెస్ట్ అవైలబుల్ విడుదల చేయాలని ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దళిత పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం నారాయణఖేడ్లో ఏర్పాటుచేసిన కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 11 జిల్లాల్లో సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులను తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు కావున వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని ఆయన అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 25 మే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం, ప్రభుత్వ ఆసుపత్రిని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: తొర్రూరు పట్టణంలోని ప్రముఖ జలాశయమైన పెద్దచేరువులో జరుగుతున్న మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన వారు మాట్లాడుతూ, పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది' అని తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని, వాటి వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు..'ఇటీవలకాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు నానాటికీ క్షీణిస్తున్నాయి. అటువంటి సమయంలో ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకోవడం అవసరం. ఈ మినీ ట్యాంక్ బ్యాండ్ ద్వారా గ్రామస్తులకు, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది, అని వారు వివరించారు..

పనుల నాణ్యతపై అధికారులను, కాంట్రాకటర్లతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ఆరా తీస్తున్నారు, ప్రజల పన్నుల ద్వారా వచ్చి ఖర్చవుతున్న డబ్బును అప్రయోజకంగా వాడకూడదని, ప్రతి రూపాయి విలువదాయకంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, చెరువుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చివరిగా, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని కలుసుకుని అభినందనలు తెలిపారు. తొర్రూరు పట్టణానికి నీటి సమస్యను పరిష్కరించేలా ముందడుగు వేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల్ మే 25(సాక్ష్యం న్యూస్) మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామం లో ఈరోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతర%శీ% ఎమ్మెల్యే మాట్లాడుతూ బోరంచ గ్రామం నేను పుట్టి పెరిగిన గ్రామం నా విద్యాభ్యాసం కూడా ఇక్కడి నుండి మొదలయ్యిందని వారు గుర్తుచేశారు, బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అందరి వాడు వారు అణగారిన వర్గాల నుండి వచ్చినవారు అని వారికి వారి కష్టాలు అన్ని తెలుసని అందుకనే అణగారిన వర్గాల ప్రజల కోసం రాజ్యాగాన్ని రచించారని రిజర్వేషన్లు తెచ్చి ఎంతో మంది జీవితలో వెలుగులు నింపారని ఈ సందర్భంగా వారు అన్నారు, అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు ముందుకెళ్లాలని మంచి విద్య ఉపాధి అవకాశాలు పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు ముఖ్యంగా మహిళలలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వారికి వివాహాలు చేయొద్దని వారి తల్లి తండ్రులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు అనంతయ్య రిటైర్డ్ టీచర్, మాక్పుడ్, దుర్గ ప్రసాద్, సంగన్న న్యాయవాది, గుండు పాటిల్,గుర్రపు మచేందర్, మారుతి,దీపక్ రెడ్డి, అఖిలేశ్ రెడ్డి, మల్లప్ప,దిలీప్ రెడ్డి,శ్రీకాంత్, ఆనంద్ మరియు జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధ మహిళలకు
అల్పాహారం అందించిన సేవ పరమో ధర్మ సంస్థ

మేడ్చల్ జిల్లా బాలాజీ నగర్ మే 25 (సాక్ష్యం న్యూస్) మేడ్చల్ నియోజకవర్గం, బాలాజీ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వై బాల్ రెడ్డి చైర్మన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆదర్శ వెల్ఫేర్ %డ% ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమం లోని వృద్ధులకు బొల్లారం లోని సేవ పరమో ధర్మ సమస్త వ్యవస్థాపకులు విజయ్ కుమార్ గైక్వాడ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం, వస్త్రములు అందజేయడం జరిగింది. అనంతరం యోగ, ఆరోగ్య విషయంలో జాగ్రత్తల గురించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్. టీవీ న్యూస్ స్టేట్ కోఆర్డినేటర్ మేడ మల్లేశం, రహమతుల్లా, దర్శన్ సింగ్, రమేష్ సింగ్ నర్సింగ్ రావు, సోనీ జాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమం చైర్మన్ వై బాల్ రెడ్డి సేవ పరమ ధర్మ ధర్మ సమస్త వారికి న్యూస్ కవరేజ్ చేసిన డిఆర్ టీవీ న్యూస్ ఛానల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇండో, బంగ్లా త్రిపుర రాష్ట్ర సరిహద్దుల వద్ద ఉన్న
సరిహద్దు ప్రాంత భారత సైనికుల ను కలిసిన బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి

కామారెడ్డి మే 25 (సాక్ష్యం న్యూస్) భారత సైనికులను కలవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మేడ్చల్ ఇంచార్జ్ మురళీధర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు అన్నారు. భారత్ దేశం,బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు వద్ద ఇండో,బంగ్లా త్రిపుర రాష్ట్ర ల వద్ద ఉన్న సరిహద్దు ప్రాంతం కు వెళ్లి మన భారత సైనికుల ను కలిసి వారి సైనిక ప్రదర్శనలు తిలకించడం జరిగింది. ఈ సందర్భంగా వారి ధైర్య సాహసాలు వారు దేశ రక్షణ కోసం సరిహద్దు వద్ద కంటికి రెప్పలా మనదేశాన్ని కాపాడుకుంటూ ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వారికి స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందనీ,భారత ప్రజలమైన మేమంతా మీ వెంటే ఉంటామని తెలియజేయడం జరిగిందన్నారు. సరిహద్దు ప్రాంతానికి వెళ్లి అక్కడ మన సైనికులను మనకోసం కష్టపడుతున్న వారిని చూసి గర్వంగా ఉందనీ, నా జీవితంలో వారిని ప్రత్యక్షంగా కలువడం వారికి శుభాకాంక్షలు తెలియజేసినందుకు నాకు చాలా సంతోషం కలిగింది, ఇది నాకు నా జీవితంలో ప్రత్యేక మైన రోజు గా భావిస్తున్నాను అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు
– మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్

నాగిరెడ్డిపేట్,మే 25 (సాక్ష్యం న్యూస్) వానకాలం పంటలకు పచ్చిరోట్టేగా ఉపయోగించే జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాల్తుమ్మెద,తాండూర్ సొసైటీలో కలిపి 200 బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఆయన సూచించారు. పచ్చిరొట్టే ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతమవుతుందని, భూమికి నత్రజని ఇతర పోషకాలను అందిస్తాయాన్ని తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుతాయి కాబట్టి జీలుగు విత్తనాలు వాడడం ద్వారా భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడి , రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గిస్తాయి అని తెలిపారు. ఇట్టి జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ ప్రతితో మండల వ్యవసాయధికారి కార్యాలయంలో సంప్రదించగలరని పేర్కొన్నారు. ఒక బస్తా (30కిలోల) జీలుగ విత్తనాలు రూ 2137.50 ఉంటుందన్నారు. దీనిని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

ఎల్లారెడ్డి మే 25 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎల్లారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన నాగం సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన అయినందున ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి నాగం సురేందర్ అని కొనియాడారు. అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న ఆశిష్యులతో రెండవసారి జిల్లా అధ్యక్ష పదవి చేపట్టారని అందుకు మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న కు రుణపడి ఉంటానని సతీష్ కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు నర్సింలు, మాజీ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, శ్రవణ్, ఇమ్రాన్, దయాకర్, గోపాల్, అరవింద్ గౌడ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులు బకాయిలు చెల్లించుకోవాలి
– ఎల్లారెడ్డి విద్యుత్ ఇంచార్జి ఎడిఎ ప్రసాద్ రెడ్డి

ఎల్లారెడ్డి, మే 25 (సాక్ష్యం న్యూస్) విద్యుత్ వినియోగదారుల బకాయి బిల్లుల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు , ఎల్లారెడ్డి విద్యుత్ ఇంచార్జి ఎ డి ఎ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని గృహ , గృహేతర , వాణిజ్య విద్యుత్ వినియోగదారుల బకాయి బిల్లుల లిస్ట్ పట్టుకుని, ఆదివారం విద్యుత్ ఎ డి ఎ, సిబ్బందితో కలిసి, విద్యుత్ బకాయి బిల్లులను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులు బిల్లులను ఎప్పటి కప్పుడు చెల్లిస్తూ ... బకాయిలు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ బిల్లుల బకాయిలు సకాలంలో చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు. గృహ, గృహేతర, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు, అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి, వ్యవసాయ రంగానికి సైతం నాణ్యమైన విద్యుత్ ను అందించే విధంగా విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ బకాయిలు లేకుండా బిల్లులు చెల్లించి, విద్యుత్ శాఖ అభివృద్ధికి సహకరించాలని, ఇంచార్జి ఎడిఎ కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఇంచార్జి విద్యుత్ ఎ డి ఎ ప్రసాద్ రెడ్డి, లైన్ మెన్ బాలకిషన్ గౌడ్, బిల్ కలెక్టర్ కిషోర్, తదితరులు ఉన్నారు.

కాలువ పనులను పరిశీలించిన
కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

కామారెడ్డి రూరల్ మే 25 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని మత్తడి కాలువ పనులను ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పరిశీలించారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీతో తొలగిస్తున్నారు. %మీూ% అక్కడికి వెళ్లి జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం నీటిపారుదల శాఖ అధికారులకు ఆయన పలు సలహాలు సూచనలు అందజేశారు.

ప్రశాంతంగా జరిగిన
గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష
– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి మే 25 (సాక్ష్యం న్యూస్) ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రామ పాలన అధికారుల స్క్రీనింగ్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పరీక్షలో 401 మంది అభ్యర్థులకు గాను 377 మంది హాజరయ్యారని, 24 మంది ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా
పదోన్నతి పొందిన ఉమేష్‌కు సన్మానం

నాగిరెడ్డిపేట్,మే 25 (సాక్ష్యం న్యూస్) ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన ఉమేష్ కి నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన ఉమేష్ ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొందడంతో ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్.రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ పాల్గొన్నారు.

ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ పండుగ

కామారెడ్డి రూరల్ మే 25 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఆదివారం ఎల్లమ్మ పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పద్మారెడ్డి, క్యాషియర్ మల్లేశ్, కమిటీ సభ్యులు శంకర్, సాయిలు, సుదర్శన్, కొత్త రాజు, మాజీ సర్పంచ్ బాలమల్లు, నాయకులు సిద్ధం స్వామి, కడారి మల్లేశ్, మొగుళ్ల సాయాగౌడ్, ప్రణీత్, శ్యామల, బాపు రాజు, సిద్ధం లింగం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడి ఎన్నిక



కామారెడ్డి రూరల్ మే 25 (సాక్ష్యం న్యూస్) రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నాగం సురేందర్ను 24 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు కలిసి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, సభ్యులు పాల్గొన్నారు

మాదిగ సేవ సమితి అధ్యక్షుడిగా
గంగని శ్రీనివాసును ఎన్నుకోవడం జరిగింది

కామారెడ్డి టౌన్ మే 25 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డిమాదిగ సేవ సమితి అధ్యక్షుడు గంగని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సేవా కార్యక్రమాలు పైన చర్చ నిర్వహించి ఏ విధంగా అయితే ముందుకు వెళ్దామని ఆలోచనతో ఆపదలో ఉన్నటువంటి వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా కొంతో గొప్ప ఆర్థికంగా అందరూ సహాయం చేయాలని ఈ యొక్క సమావేశంలో నిర్ణయించడం జరిగినది ఏదైతే స్థాపించిన వాట్సాప్ గ్రూప్ లో ఉన్నటువంటి ఎనిమిది వందల మంది మంచి మనసుతో తోచినంత డబ్బుని ఇచ్చినచో బాధితులకు మనం ఆదుకున్న వాళ్ళం అవుతామని శ్రీనివాస్ కోరారు వివిధ గ్రామాల నుండి విచ్చిసిన కమిటీ సభ్యులు కామారెడ్డి ఆర్ ఎం బీ గెస్ట్ హౌస్ లో మార్పల్లి అరుణ్ గర్గుల్ చిట్టాపురం శంకర్ చిట్టాపురం గంగాధర్ కన్నాపూర్ దేమే రాజలింగం దప్పు రాజనర్సు శగా నవీన్ కర్రోల్ల సతీష్ నరసన్నపల్లి ఏలూరి బాలయ్య ఏలూరి రాజశేఖర్ బావనిపేట్ గంగని రాజేందర్ మార్కల్ సిందం మధుకర్ సింగరాయి పల్లె శివోల్లో శ్రీకాంత్ రామేశ్వర్ పల్లె తెడ్డు బాలరాజు కొత్తపల్లి సాయిలు తెడ్డు రవి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది కమిటీ సభ్యులు అందరూ కలసి గంగని శ్రీనివాస్ ఫౌండర్ అధ్యక్షులు గారికి సన్మానం చేయడం జరిగింది

శ్రీ లక్ష్మీ గణపతి (కొత్త బస్టాండ్) ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

కామారెడ్డి మే 25 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీని ఆదివారం ఉదయం 11 గంటలకు కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ధర్మకర్త రాజన్న గారి లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడి అభివృద్ధి తో పాటు గుడికి వచ్చే భక్తులకు పలు సౌకర్యాలు కల్పించేందుకు ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఈ కమిటీలో ఆమెతోపాటు రాజన్న గారి శ్రీకాంత్, ఆబోతుల పద్మ, సోమ దత్త చాటో ఉపాధ్యాయ, రాజన్న గారి వరాలు, రాజన్న గారి వెంకటేష్, జక్కుల వనిత, మగ్గిడి శ్రీనివాస్, తోకల రమ, డాకూరి మోహన్, కనకంటి హరీష్ (చిన్న) , జొన్నల వేణు, విట్టల్ ముదిరాజ్ (ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు) నరసవ్వ, రాజన్న గారి అండాలు, కే ఉష, ఎం రమేష్, ఎం శ్రీనివాస్, మణి ప్రసాద్, సంతోష్ శర్మ, పోత గోని నారాగౌడ్, రాచర్ల నవీన్ కుమార్ చాట్ల వేణుగోపాల్, లక్ష్మీకాంత్ తదితరులతో కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

తండ్రిని గొడ్డలితో నరికి చంపిన తనయుడు

నాగిరెడ్డిపేట్(లింగంపేట్),మే 25 (సాక్ష్యం న్యూస్) తన తల్లిని కాదని మరో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమైన తండ్రిని కుమారుడు అతి కిరాతంగా గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి తండాలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యపల్లి తండాకు చెందిన దేవసోత్ ఫకీరాకు(46)కు పంగీ అనే మహిళతో 25 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి కుమారుడు ప్రకాశ్ నాయక్ ,కూతురు ఉన్నారు. కూతురికి పెళ్లి చేశారు. ఫకీరా పర్మల్ల తండాకు చెందిన ఓ మహిళను రెండో పెళ్లి చేసుకోవాలని అనుకున్నాడు. అయితే దీనికి కుమారుడు వ్యతిరేకించాడు. పెళ్లీడుకు వచ్చిన కుమారుడు ఉండగా,రెండో పెళ్లి ఎందుకుని ఇంట్లో కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పలుమార్లు గ్రామస్థులతో పంచాయితీలు సైతం జరిగాయి,గ్రామస్థులు,బంధువులు సర్ది చెప్పారు. అయితే శనివారం రాత్రి సైతం తండ్రి కొడుకులు మరోసారి గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఇటీవల కొత్తగా నిర్మించిన ఇంటిని గ్యాస్ సిలిండర్‌కు నిప్పు అంటించి పేల్చేస్తా అని ఫకీరా అన్నాడు. దీంతో ఆవేశానికి గురైన ఆయన కొడుకు ప్రకాశ్ గొడ్డలితో తండ్రిని నరికాడు. దింతో తీవ్రంగా గాయపడ్డ ఫకీరా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ప్రొహిబిషన్ ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.

ఆర్యక్షత్రియ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
– చత్రపతి శివాజీ స్ఫూర్తితో పడిగేలా రాజేశ్వరరావు

రామారెడ్డి మే 25 (సాక్ష్యం న్యూస్) ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని ఆదివారం చత్రపతి టీచర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలో నిర్వహించగా ముఖ్య అతిథులు జిల్లా ఆర్య క్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి వజీర్ శివాజీ రావు, మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, టీఎస్పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రఆనంద్ మాట్లాడుతూ...! ఆర్యక్షత్రియ విద్యార్థులకు చదువులో రాణించే వారికి ఎలాంటి సహాయ సహకారాలనైన అందించడానికి ప్రతినిధులము సిద్ధంగా ఉన్నామని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సమాజంలో గుర్తింపు పొందాలని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు సన్మాన కార్యక్రమం చేపట్టిన చత్రపతి టీచర్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఇంకా చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంజనీరింగ్, ఇంటర్,పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఇటీవల ఉద్యోగాలు టీచరు పోలీస్ గ్రూప్ 4 సాధించిన అభ్యర్థులను సన్మానించారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు హన్మాంతోల్లా బాలకిషన్ రావు రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనోహర్రావు, కౌన్సిలర్ కృష్ణాజీ రావు, ప్రతినిధులు ఆనందరావు, శ్రీకాంత్ రావు ,ఆర్కే కళాశాలల కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి, ఎస్ ఆర్ కె ప్రిన్సిపాల్ దత్తాద్రి, గరిడే రవీందర్ చత్రపతి టీచర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి దంతపల్లి రమేష్ చత్రపతి టీచర్ సొసైటీ సభ్యులు రాజశేఖర్, కృష్ణారావు, కృష్ణాకర్, శంకర్రావు, కృష్ణమూర్తి, శ్రీధర్ రావు, కమలాకర్, అశోక్, మధు,రవి, సుధాకర్, నవీన్, బలవంత రావు పాల్గొన్నారు.

సన్ రైజర్స్ హ్యాట్రిక్ విజయం

కేకేఆర్ పై గ్రాండ్ విక్టరీ..

సన్ రైజర్స్ రెచ్చిపోయింది. అభిమానుల అంచనాలకు తగినట్లుగా ఈ మ్యాచ్ లో సత్తా చాటిన మాజీ చాంపియన్.. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ పై 110 పరుగులతో ఘన విజయం సాధించింది. దీంతో ఈ సీజన్ లో ఆరో విజయంతో సీజన్ ను ముగించింది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 278 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్, 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హెన్రిచ్ క్లాసెన్ వన్ డౌన్ లో బ్యాటింగ్ కి దిగి, అద్భుత అజేయ సెంచరీ (39 బంతుల్లో 105 నాటౌట్, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) తో దుమ్ము రేపాడు. బౌలర్లలో సునీల్ నరైన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం కొండంత టార్గెట్ తో బరిలోకి దిగిన కేకేఆర్ 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మిడిలార్డర్ బ్యాటర్ మనీశ్ పాండే (23 బంతుల్లో 37,2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హర్ష్ దూబే, హర్షల్ పటేల్, ఇషాన్ మలింగా మూడేసి వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంతో సీజన్ లో ఆరో విజయాన్ని సన్ రైజర్స్ సాధించి, పట్టికలో 6వ స్థానానికి ఎగబాకింది. ఇప్పటికే ఇరుజట్లు ప్లే ఆఫ్ రేసుకు దూరం కావడంతో భారీ స్కోరే టార్గెట్ గా బరిలోకి దిగాయి. ఇక ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ కి ఓపెనర్లు అభిషేక్ శర్మ (16 బంతుల్లో 32, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), ట్రావిస్ హెడ్ (40 బంతుల్లో 76, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) ఆకట్టుకున్నారు. తొలి ఓవర్లో రెండు పరుగులు వచ్చిన తర్వాత ఓపెనర్లు వీరవిహారం చేశారు. ఇరు ఆటగాళ్లు రెండు వైపులా కమ్ముకు రావడంతో కేకేఆర్ బౌలర్లు నిస్సహాయంగా మారిపోయారు. భారీగా బౌండరీలు బాదడంతో 41 బంతుల్లోనే 92 పరుగులు జతయ్యాయి. స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో అభిషేక్ ఔటైనా.. హెడ్ తన ట్రేడ్ మార్కు షాట్లతో రెచ్చిపోయి, 26 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. ఇక హిట్టింగ్ కోసమే వన్ డౌన్ లో వచ్చిన క్లాసెన్ తన మార్కును చూపెట్టాడు. ఆరంభం నుంచే దంచుడే దంచుడు మొదలు పెట్టాడు. వీరిద్దరూ చాలా వేగంగా పరుగులు సాధించడంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. మధ్యలో హెడ్ ఔటైనా.. క్లాసెన్ మాత్రం.. తగ్గేదేలే అంటూ చెలరేగి పోయాడు. ఇషాన్ కిషన్ (29) నెమ్మదిగా ఆడి, యాంకర్ ఇన్నింగ్స్ తో స్ట్రైక్ రొటేట్ చేయగా, క్లాసెన్ మాత్రం.. 17 బంతుల్లోనే ఫిఫ్టీ చేసి, సెంచరీ వైపుగా దూసుకెళ్లాడు. ఆ తర్వాత ఆడిన మరో 20 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో టోర్నీలో మూడో జాయింట్ ఫాస్టెస్ట్ సెంచరీని నమోదు చేశాడు. చివర్లో అనికేత్ వర్మ (12 నాటౌట్) కూడా ఒక చేయి వేయడంతో టోర్నీలో మూడో అత్యధిక స్కోరును సన్ రైజర్స్ సాధించింది. ఈ టోర్నీలో టాప్-5 స్కోర్లలో నాలుగు సన్ రైజర్ వే కావడం విశేషం. రికార్డు బ్రేకింగ్ ఛేజింగ్ అవసరమైన స్థితిలో బ్యాటింగ్ మొదలు పెట్టిన కేకేఆర్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే ఓపెనర్లు సునీల్ నరైన్ (31), క్వింటన్ డికాక్ (9), కెప్టెన్ అజింక్య రహానే (15), అంగ్ క్రిష్ రఘువంశీ (14),రింకూ సింగ్ (9), అంద్రూ రసెల్ డకౌట్ కావడంతో 95 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. చివర్లో మనీశ్ పాండే మూడు సిక్సర్లు బాదడంతో కేకేఆర్ కి ఓటమి అంతరం తగ్గింది. ఈ విజయంతో కేకేఆర్ పై ఎట్టకేలకు ఓ విజయం సాధించింది. గత ఐదు మ్యాచ్ ల్లో కేకేఆర్ చేతిలో ఓడిన సన్.. ఈ మ్యాచ్ లో మాత్రం విజయం సాధించి, పరాజయ పరంపరకు అడ్డుకట్ట వేసింది. అలాగే తమ కెరీర్లో పరుగుల పరంగా రెండో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్ తర్వాత టోర్నీలో తమ ప్రస్థానాన్ని సన్, కేకేఆర్ ముగించాయి.

ఫార్ములా రేస్‌లో చరిత్ర సృష్టించిన ఇండియన్

భారత యంగ్ రేసర్ కుష్ మైనీ చరిత్ర సృష్టించాడు. ఫార్ములా ఎఫ్-2 స్ప్రింట్ రేసింగ్‌లో విజయం సాధించిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కాడు. మొనాకోలోని కోట్ డి అజుర్ (%ఙవ ఎూఓబతీ%) లో జరిగిన ఈ స్ప్రింట్ రేసులో కుష్ తొలి స్థానంలో నిలిచాడు. దీంతో, మొనాకోలో టాప్‌లో నిలిచిన ఏకైక భారతీయ రేసర్‌గా అరుదైన ఘనత సాధించాడు.ఈ రేస్‌లో కుష్ పోల్ పొజిషన్ నుంచి రైడ్ ప్రారంభించి, దాదాపు 30 ల్యాప్‌ల్లో లీడ్‌లో కొనసాగాడు. తన ప్రత్యర్థి గాబ్రియేల్ మినీ నుంచి తీవ్ర పోటీ ఎదురైనప్పటికీ కుష్ నిలకడగా రాణించి, రేసు పూర్తి చేశాడు. అతడు 44:57.63 నిమిషాల్లోనే రైడ్ కంప్లీట్ చేశాడు. ఇక తన విజయం పట్ల కుష్ సంతోషం వ్యక్తం చేశాడు. తనకు మద్దతుగా నిలిచి వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు. కాగా, తాజా విజయంతో కుష్ తదుపరి ఫీచర్ %ఖ%- 10 రేసుకు కూడా అర్హత సాధించాడు.ఇక కుష్ విజయంపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర ఆనందం వ్యక్తం చేశారు. పోడియం ఈవెంట్‌కు సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'మోంటే కార్లోలో %భీ% 2 రేస్‌లో నెగ్గిన తొలి భారతీయుడిగా కుష్ మైనీ చరిత్ర సృష్టించాడు. నువ్వు మా టీమ్ (మంహీంద్ర రేసింగ్)లో ఉన్నందుకు గర్వంగా ఉంది' అని ఆనంద్ మహీంద్ర ట్వీట్ చేశారు.

రషీద్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డ్..!!

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అంత గొప్పగా రాణించలేదు. ఈ సీజన్ లో రషీద్ ఖాన్ పరుగులను ఆపలేకపోవడంతోపాటు ఎక్కువగా వికెట్లు తీయలేకపోయాడు. గుజరాత్ టైటాన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో రషీద్ ఖాన్ ఘోరంగా విఫలమయ్యారు. ఆ ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ తన 4ఓవర్లలో స్పెల్లో 42 పరుగులు చేశాడు. రషీద్ సీఎస్కే బ్యాటర్లు లక్ష్యంగా

చేసుకున్నారు. రషీద్ ఖాన్ బౌలింగ్ లో భారీ షాట్లను బాదారు. రషీద్ కు ఒకే ఒక్క వికెట్ దక్కింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డు గుజరాత్ బౌలర్ రషీద్ ఖాన్ పేరు మీద నమోదు అయ్యింది. ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ తన నాలుగు ఓవర్ల స్పెల్‌లో 42 పరుగులు ఇచ్చాడు. రషీద్‌ను %జూఖ% బ్యాట్స్‌మెన్ తీవ్రంగా లక్ష్యంగా చేసుకున్నారు. వారు అతనిపై భారీ షాట్లు కొట్టారు. రషీద్ కు ఒకే ఒక్క వికెట్ దక్కింది. ఐపీఎల్ చరిత్రలో అత్యంత అవమానకరమైన రికార్డు గుజరాత్ జెర్సీలో రషీద్ పేరు మీద నమోదైంది.ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు ఇప్పుడు రషీద్ ఖాన్ పేరిట నమోదైంది. ఈ అవమానకరమైన జాబితాలో ఉమ్మడి అగ్రస్థానానికి చేరుకున్నారు. %ఖూ% 2025లో రషీద్ బౌలింగ్‌లో బ్యాట్స్‌మెన్ ఇప్పటివరకు మొత్తం 31 సిక్సర్లు బాదారు. 2022 సంవత్సరం ప్రారంభంలో, మహ్మద్ సిరాజ్ కూడా ఒక సీజన్‌లో మొత్తం 31 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో, వనిందు హసరంగా కూడా ఈ సంవత్సరం 30 సిక్సర్లు కొట్టాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో ఆడిన 14 మ్యాచ్‌ల్లో రషీద్ 9 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ఈ కాలంలో అతని ఆర్థిక వ్యవస్థ కూడా 9.47 గా ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. జట్టు తరపున, డెవాల్డ్ బ్రెవిస్ తుఫాను రీతిలో బ్యాటింగ్ చేసి కేవలం 23 బంతుల్లో 57 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో, బ్రెవిస్ 4 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. అదే సమయంలో, డెవాన్ కాన్వే 35 బంతుల్లో 52 పరుగులు చేయగా, ఆయుష్ మాత్రే 17 బంతుల్లో 34 పరుగులు చేశాడు. చివరి ఓవర్లలో రవీంద్ర జడేజా 18 బంతుల్లో 21 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

సొంతగడ్డపై గుజరాత్ కు భారీ షాక్

చెన్నై చేతిలో ఘోర పరాజయం

తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ బోల్తా కొట్టింది. టేబుల్ టాపర్, బాటమ్ జట్ల మధ్య జరిగిన పోరులో చెన్నై విజయం సాధించింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా ఆదివారం అహ్మదాబాద్ లో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ పై 83 పరుగులతో గెలుపొందింది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 230 పరుగులు చేసింది. యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ స్టన్నింగ్ ఫిఫ్టీ (23 బంతుల్లో 57,4 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ కు రెండు వికెట్లు దక్కాయి. రికార్డు ఛేదనతో బరిలోకి దిగిన గుజరాత్ ఒత్తిడికి తట్టుకోలేక 18.3 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ సాయి సుదర్శన్ (28 బంతుల్లో 41, 6 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ మూడు వికెట్లతో సత్తా చాటి, పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. ఈ ఫలితంతో క్వాలిఫయర్ 1లో ఆడాలనుకున్న గుజరాత్ కు షాక్ తగిలింది. ఇప్పుడు మిగతా జట్ల ఫలితాలపై గుజరాత్ ఆడనుంది. ఈ సీజన్ లో బ్యాటింగ్ వైఫల్యంతో తమ చరిత్రలో తొలిసారి బాటమ్ ఆఫ్ ద టేబుల్ గా నిలిచిన చెన్నై.. ఈ మ్యాచ్ లో జూలు విదిల్చింది. బ్యాటర్లంతా తలో చేయి వేయడంతో చెన్నై భారీ స్కోరు సాధించింది. ఆరంభంలోనే ఓపెనర్లు ఆయుష్ మాత్రే (17 బంతుల్లో 34, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) , డేవన్ కాన్వే (35 బంతుల్లో 52, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో ఆకట్టుకున్నారు. వీరిద్దరూ దూకుడుగా ఆడటంతో తొలి వికెట్ కు 44 పరుగులు జమయ్యాయి. ఆ తర్వాత ఊర్విల్ పటేల్ (37) కూడా బ్యాట్ ఝుళిపించాడు. వీరిద్దరూ వేగంగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగులెత్తింది. ఈ క్రమంలో రెండో వికెట్ కు వీరిద్దరూ 63 పరుగులు జత చేశారు.
ఈ క్రమంలో కాన్వే 34 బంతుల్లో ఫిఫ్టీ చేసుకుని ఔటయ్యాడు. చివర్లో బేబీ ఏబీగా పేరుగాంచిన బ్రెవిస్ బౌండరీల వర్షంతో చెన్నైకి ఊహించని భారీ స్కోరు అందించాడు. తను 19 బంతుల్లోనే ఫిఫ్టీ చేయడంతో చెన్నై 230 పరుగుల స్కోరును దాటింది. రవీంద్ర జడేజా (21 నాటౌట్) ఫర్వాలేదనిపించాడు. ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన జట్లు.. క్వాలిఫై అయిన జట్లకు షాకిచ్చే సంప్రదాయన్ని చెన్నై కూడా పాటించింది. ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే బౌలర్లు చెలరేగి, వికెట్లు తీసి గుజరాత్ ను కట్టడి చేసింది. ముఖ్యంగా టాప్-త్రీలో కీలకమైన కెప్టెన్ శుభమాన్ గిల్ (13), జోస్ బట్లర్ (5) వికెట్లను త్వరగా తీసి గుజరాత్ నడ్డి విరిచింది. ఓ ఎండ్ లో సుదర్శన్ పోరాడిన అతనికి సహకరించే ఆటగాళ్లు కరువయ్యారు. షేర్ఫేన రూథర్ ఫర్డ్ డకౌట్, షారూఖ్ ఖాన్ (19), రాహుల్ తెవాటియా (14) విఫలం కావడంతో గుజరాత్ గెలుపుపై ఆశలు వదిలేసుకుంది. చివర్లో అర్షద్ ఖాన్ (20) మూడు సిక్సర్లతో చెలరేగడంతో ఓటమి అంతరం తగ్గింది.
బౌలర్లలో అన్సుల్ కాంబోజ్ కు మూడు, రవీంద్ర జడేజాకు రెండు వికెట్లు దక్కాయి. తాజా ఫలితంతో గుజరాత్ ఇప్పుడు ఎలిమినేటర్ ఆడే ప్రమాదంలో పడింది. ముంబై-పంజాబ్, ఆర్సీబీ మ్యాచ్ ల ఫలితాలపై టెన్షన్ గా ఉంది.

రిటైర్మెంట్ పై ఇప్పుడే తొందరేం లేదు

- నాకు ఇంకా టైమ్ ఉంది. ఆలోచించుకోని చెబుతా
- నా ఆట ముగిసిందని చెప్పను
- అలా అని తిరిగి వస్తానని కూడా కచ్చితంగా చెప్పలేను
- ఐపీఎల్ రిటైర్మెంట్‌పై ధోనీ కీలక వ్యాఖ్యలు

2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జర్నీ ముగిసింది. ఆదివారం గుజరాత్‌తో మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచి, టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక అందరి దృష్టి సీనియర్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీపైనే ఉంది. ఈ మ్యాచ్ తర్వాత ధోనీ ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ప్రచారం జరిగింది. దీంతో యావత్ క్రికెట్ ప్రపంచం అంతా ధోనీ ఏం చెబుతాడా అని ఎదురుచూసింది.
'ఈ సీజన్ గొప్పగా లేదు. కానీ, విజయంతో ముగించాం. ఇక రిటైర్మెంట్ అంటారా. దానికి ఇప్పుడే తొందరేం లేదు. నిర్ణయం తీసుకునేందుకు 4-5 నెలల సమయం ఉంది. ఒకవేళ వ్యక్తిగత ప్రదర్శనల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలంటే అనేక మంది క్రికెటర్లు 22ఏళ్లకే రిటైర్ అవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం నేను రాంచీకి వెళ్తాను. అక్కడ బైక్ రైడింగ్‌లు ఎంజాయ్ చేయాలి. అయితే నా ఆట ముగిసిందని చెప్పను. అలా అని తిరిగి వస్తానని కూడా కచ్చితంగా చెప్పలేను. బరిలో దిగాలంటే ఫిట్‌నెస్ ముఖ్యం. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు నాకు ఇంకా టైమ్ ఉంది. ఆలోచించుకోని చెబుతా' అని ధోనీ తన రిటైర్మెంట్‌పై మాట్లాడాడు.కాగా, తాజా వ్యాఖ్యలతో ధోనీ మరోసారి అభిమానులను కన్ఫ్యూజన్‌లో పడేశాడు. తాను ఐపీఎల్‌లో కొనసాగేది, లేనిది ఎటూ తేల్చలేదు. ప్రస్తుతం రాంచీలో బైక్ రైడింగ్‌లు ఎంజాయ్ చేస్తున్నట్లు చెప్పిన ధోనీ, వచ్చే సీజన్ లో ఆడాలా వద్దా అని నిర్ణయించుకోడానికి ఇంకా సమయం ఉందని అన్నాడు.ధోనీకి ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్‌పై ప్రచారం సాగుతోంది. కానీ, ధోనీ ఆ ప్రచారాలను కొట్టిపారేస్తూ ప్రతీ సీజన్‌లో బరిలోకి దిగుతున్నాడు. ఈసారీ అలాగే ఆడాడు. కానీ, ఈ సీజన్ లో ధోనీ బ్యాట్‌తో పెద్దగా రాణించలేదు. 14 మ్యాచ్ ల్లో 196 పరుగులే చేశాడు. ప్రస్తుతం ధోనీ వయసు 43ఏళ్లు. దీంతో అతడు తప్పకుంటేనే బెటర్ అంటూ డిమాండ్లు సైతం వినిపిస్తున్నాయి.

పవర్ ప్లేలోనే మ్యాచ్ మా నుంచి దూరమైంది

ఓటమి తర్వాత గుజరాత్ కెప్టెన్ శుభమన్ గిల్

ఐపీఎల్ 2025లో తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను చెన్నై సూపర్ కింగ్స్ 83 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్కే జట్టు 230 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ జట్టు 147 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ సీజన్‌లో గుజరాత్ జట్టుకు ఇది వరుసగా రెండో ఓటమి. ఇప్పుడు ఐపీఎల్ 2025లో టాప్-2లో ఉండే అవకాశాలు కొంచెం తక్కువగా కనిపిస్తున్నాయి. గుజరాత్ ఓటమి తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక ప్రకటన చేశాడు.ఓటమి అనంతరం శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. పవర్ ప్లేలోనే మ్యాచ్ తమ నుంచి దూరమైందని చెప్పుకొచ్చారు. అప్పటి నుంచి తాము ఎప్పటికీ మ్యాచ్‌లోకి తిరిగిరాలేమని అనిపించిందన్నాడు. 230 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం ఎప్పుడైనా కష్టమేనని పేర్కొన్నాడు. ఇప్పటికే ఔట్ అయిన జట్లు కోల్పోవడానికి ఇంకా ఏమి లేదని.. ఈ క్రమంలోనే వారు పూర్తి బలంతో ఆడతారన్నారు. తాము ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండలేకపోయామన్నారు. మేము లొంగిపోయామని భావిస్తున్నట్లు గిల్ చెప్పుకొచ్చాడు. మధ్య ఓవర్లలో పరుగులను ఆపడం చాలా ముఖ్యమని.. అలా చేయకపోతే అది సవాలుగా ఉంటుందన్నాడు. గత రెండు మ్యాచ్‌లలో మేము మిస్ అయింది ఇదేనన్నాడు.మంచి విషయం ఏమిటంటే మాకు రెండు లేదా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి కాబట్టి ప్లేయర్లు మొహాలిలో ఆడటానికి ప్రేరణ పొందుతారన్నాడు. అదృష్టవశాత్తూ తాను తన స్వస్థలానికి తిరిగి వెళ్తున్నానని... అక్కడ చాలా క్రికెట్ ఆడానన్నాడు. ఇది నిజంగా ఉత్సాహంగా ఉంటుందని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్ని చాటి చెప్పేలా మా 'షష్టి పూర్తి' చిత్రం ఉంటుంది

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్

నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్ లో రూపేశ్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ సినిమా మే 30న విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇక శనివారం (మే 24) నాడు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఈస్ట్ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ , పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

'మనం ఎవరో తెలియకుండానే ప్రేమించేది తల్లి.. తనకు తెలియని ప్రపంచాన్ని కూడా భుజాలపై ఎక్కించుకుని మరీ మనకు చూపించేది తండ్రి'.. అంటూ ట్రైలర్ ప్రారంభంలో హీరో చెప్పే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ తరువాత 'సరిగ్గా లేనివాటిని సవరించడం నా కర్తవ్యం.. న్యాయాన్ని కాపాడటం నా వృత్తి' అంటూ హీరో కారెక్టరైజేషన్‌ను చెప్పే డైలాగ్.. 'మనసుని కాకుండా మనిషి అలవాట్లను ప్రేమించే నువ్వు మార్పు గురించి మాట్లాడకు' అని రాజేంద్ర ప్రసాద్ చెప్పే ఎమోషనల్ డైలాగ్‌తో కథలోని ఎమోషన్ అర్థం అవుతుంది.. 'అన్నీ అనుకున్నట్టు జరిగే అది జీవితం ఎందుకు అవుతుంది?'.. 'అసలు ఇలాంటి పరిస్థితి నాకే కాదు ఎవ్వరికీ రాకూడదు' అంటూ ట్రైలర్ చివర్లో చూపించిన సీన్లతో కథలోని సంఘర్షణ అందరికీ తెలుస్తుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో

రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. ''షష్టి పూర్తి' టైటిల్‌తో కథ నా వద్దకు వచ్చినప్పుడు ఆశ్చర్యపోయాను. వయసుకు తగ్గ పాత్రలు నాకు ఒక్కడికే వస్తున్నాయా? అని ఆశ్చర్యం వేసింది. నేను నిజ జీవితంలో షష్టి పూర్తిని తప్పించుకోవాలని ప్రయత్నించాను. కానీ ఇలా సినిమా రూపంలో 'షష్టి పూర్తి' జరిగింది. అది నటుడిగా నా అదృష్టం. ఈ రోజు ఇక్కడకు నా కోసం వచ్చిన నా సోదరులైన రామ్మోహన్, ప్రసాద్ గార్లకు థాంక్స్. మేం ఎప్పుడు కలిసినా కూడా రాజకీయాల గురించి మాట్లాడుకోం. పెళ్లి సమయంలో నా పాటే.. చావు సమయంలో నా పాటే.. ఇక షష్టి పూర్తి టైంలో పాట లేదండి అని కొందరు అనేవాళ్లు. ఇప్పుడు ఆ 'షష్టి పూర్తి' పాట కూడా వచ్చింది. మళ్లీ ఆ పాటను ఇళయరాజా గారు చేయడం మరో అదృష్టం. ఇక పవన్ ప్రభ మ్యూజిక్ టేస్ట్ మామూలుగా ఉండదు. కీరవాణి గారితోనూ ఓ పాట రాయించుకున్నాడు. చైతన్య ప్రసాద్ ఎన్నో గొప్ప పాటల్ని రాశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్ని చాటి చెప్పేలా మా చిత్రం ఉంటుంది. తల్లిదండ్రుల పెళ్లిని బిడ్డలు చూడలేరు.. అలా బిడ్డలు చూడగలిగే తల్లిదండ్రుల పెళ్లే మా ఈ 'షష్టి పూర్తి'. అర్చనతో ఇన్నేళ్ల తరువాత కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా హీరో, నిర్మాత రూపేశ్ ఈ చిత్రం కోసం ఎంతో కష్టపడ్డారు. ఆకాంక్ష చక్కగా నటించారు. ఇది మన తెలుగు వారందరి సినిమా. మే

30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.

శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ .. ''షష్టి పూర్తి' లాంటి చక్కటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. మా అన్నయ్య రాజేంద్ర ప్రసాద్ గారు నాకు ఎప్పుడూ అండగా నిల్చున్నారు. ఆయన సినిమా చూస్తే చాలు మా కష్టాలన్నీ, ఒత్తిళ్లు పోతాయి. ఈ మాటలు నేను కాదు సాక్ష్యాత్తు పీవీ నరసింహారావు గారు అన్న మాటలే. కుటుంబ విలువల్ని కాపాడాలని 'ఆ నలుగురు' సినిమాతో సందేశాన్ని ఇచ్చారు. పిల్లలే తల్లిదండ్రులకు మళ్లీ పెళ్లి అంటూ 'షష్టి పూర్తి' చేస్తే కలిగే ఆనందం గురించి మాటల్లో చెప్పలేం. మళ్లీ కుటుంబ విలువల్ని చాటి చెప్పేందుకు ఈ చిత్రం వస్తుంది. ఇలాంటి చిత్రాలు సమాజం కోసం సక్సెస్ అవ్వాలి. అర్చన గారిని చూస్తే నాకు పాత సినిమాలన్నీ గుర్తుకు వచ్చాయి. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి' అని అన్నారు.

శాసనసభ సభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ .. 'రాజేంద్ర ప్రసాద్ గారు నాకు మంచి ఆప్తులు. ఆయన ఆహ్వానం మేరకు ఇక్కడకు వచ్చాను. సినిమా ఫంక్షన్లో పాల్గొనడం ఇదే మొదటి సారి. రూపేశ్ గారికి ఈ చిత్రంతో మంచి విజయం దక్కాలి. చైతన్య ప్రసాద్ పాటలు నాకు చాలా ఇష్టం. ఆ నలుగురు సినిమా అన్నా, ఆయన రాసిన పాటలన్నా నాకు చాలా ఇష్టం. నాకు అన్న ఎన్టీఆర్ గారు తరువాత, రాజేంద్ర ప్రసాద్ గారంటే చాలా ఇష్టం. 'షష్టి పూర్తి' చిత్రం పెద్ద విజయం సాధించాలి. అందరికీ ఆల్ ది బెస్ట్' అన్నారు.

హీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూ .. 'మా సినిమా కోసం వచ్చిన రామ్మోహన్ గారికి, ప్రసాద్ గారికి థాంక్స్. మా చిత్రం కోసం పెద్ద పెద్ద టెక్నీషియన్లు పని చేశారు. అది నా క్రెడిట్ కాదు. ఇంత మంచి కథ నా వద్దకు రావడం నా అదృష్టం. ఈ క్రెడిట్ అంతా కూడా దర్శకుడు పవన్‌దే అవుతుంది. రాజేంద్ర ప్రసాద్ గారితోనే ఇకపై అన్ని చిత్రాలు చేయాలనిపిస్తుంది. ఏడాది క్రితం సినిమా షూట్ అయిపోయింది. ఏడాది పాటుగా ఈ మూవీని భుజాన మోస్తూనే ఉన్నారు. అర్చనమ్మతో షూటింగ్ చేస్తుంటే.. ఇంట్లో అమ్మతో ఉన్నట్లు అనిపించేది. మా లాంటి కొత్త వారితో పని చేసేందుకు వచ్చిన ఆకాంక్ష గారికి థాంక్స్. చైతన్య ప్రసాద్ గారు ఈ కథను మాకంటే ఎక్కువగా నమ్మారు. ఆయన సపోర్ట్ వల్లే మేం ఇక్కడి వరకు రాగలిగాం. ఇలాంటి కుటుంబ కథను, విలువలు చెప్పే కథను నేను చిన్న స్కేల్‌లో చూపించలేను. కథకు ఇంత భారీతనం అవసరం. అందుకే అలాంటి కాస్ట్, ఇళయరాజా గారు, తోట తరణి వంటి వారిని తీసుకున్నాం. మే 30న మా చిత్రం విడుదల అవుతోంది. రెండ్రోజుల్లోనే నా డబ్బులన్నీ తిరిగి వస్తాయి' అని అన్నారు.

దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ ..''షష్టి పూర్తి' సినిమా ఇంత బాగా రావడానికి సహకరించి పని చేసిన ప్రతీ ఒక్కరికి థాంక్స్. అందరికీ మా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారి లాంటి గొప్పవారితో పని చేసే అవకాశం ఇచ్చిన రూపేశ్ గారికి థాంక్స్. ఈ చిత్రానికి చైతన్య ప్రసాద్ గారు పెద్ద కొడుకు లాంటి వారు. మాకు ఇంత మంచి సంగీతం ఇచ్చిన ఇళయరాజా గారికి, ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి గారికి థాంక్స్. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

నటి అర్చన మాట్లాడుతూ .. 'మా 'షష్టి పూర్తి' సినిమా కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఆకాంక్ష చాలా మంచి నటి. ఎంతో గొప్ప టాలెంట్ ఉన్న నటి. పవన్ ప్రభ తన తల్లి పేరుని పెట్టుకున్నాడు. సినిమాలోని ప్రతీ ఎమోషన్‌ను తన తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్నాడు. రాజేంద్ర ప్రసాద్ గారు ఓ సినిమాలో ఉంటే.. అందులో అన్నీ ఉన్నట్టే. ఏ పాత్రలోకైనా, ఏ సినిమాలోకి అయినా ఆయన పరకాయ ప్రవేశం చేస్తారు. ఆయన చాలా గొప్ప నటులు. మళ్లీ రెండు దశాబ్దాల తరువాత రాజేంద్ర ప్రసాద్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. మళ్లీ ఇళయరాజా గారి సంగీత సారథ్యంలో పని చేయడం సంతోషంగా ఉంది. మా అందరినీ పవన్ ప్రభ ఒక చోటకు తీసుకు వచ్చారు. హీరోగా, నిర్మాతగా రూపేశ్ ఈ చిత్రానికి వంద శాతం న్యాయం చేశారు. అసలు ఈ రోజుల్లో ఓ సినిమా తీయడం, ముగించడం ఓ యాగం, విష పరీక్ష లాంటిది. ఇలాంటి ఓ సినిమాను తీయడం అంత సులభం కాదు. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

హీరోయిన్ ఆకాంక్ష సింగ్ మాట్లాడుతూ .. ''షష్టి పూర్తి' సినిమా నాకు ఎంతో ప్రత్యేకం. ఈ మూవీతో నాకు ఓ మంచి ఫ్యామిలీ దొరికింది. ఈ మూవీ అందరినీ ఏడ్పిస్తుంది.. నవ్విస్తుంది.. ఎమోషన్స్‌తో కదిలిస్తుంది. జానకి లాంటి మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. రాజేంద్ర ప్రసాద్ గారితో మళ్లీ నటించడం ఆనందంగా ఉంది. అర్చన గారిని చూస్తే మా అమ్మగారే గుర్తుకు వచ్చారు. ఇళయరాజా గారి సంగీతం మా సినిమాకు బలం. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

లిరిసిస్ట్ చైతన్య ప్రసాద్ మాట్లాడుతూ .. 'తుమ్మలపల్లి కళాక్షేత్రం అంటే నాకు చాలా ఇష్టం. ఈ స్థలం నాకు ఎంతో మంది స్నేహితుల్ని ఇచ్చింది. ఈ సినిమాకు పాటలు రాయమని పవన్, రూపేశ్ నా వద్దకు వచ్చారు. ఇళయరాజా గారి సంగీత సారథ్యంలో పాటలు రాయమని చెప్పారు. అది నేను నమ్మలేదు. టికెట్ వేసి చెన్నైకి తీసుకెళ్లే వరకు నమ్మలేదు. ఇళయరాజా గారి స్టూడియోలోకి వెళ్లడంతో నాకు గర్భగుడిలోకి వెళ్లినట్టు అనిపించింది. నేను ఎంతో మందికి పాటలు రాశాను. కానీ ఇళయరాజా గారికి రాసే అవకాశం నాకు 'షష్టిపూర్తి' టీం ఇచ్చింది. ఈ టీంకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని అన్నారు.

'యుఫోరియా' చిత్రం అందరికీ నచ్చుతుంది, అందరినీ మెప్పిస్తుంది

'ఫ్లై హై' సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు గుణ శేఖర్

గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద నీలిమ గుణ నిర్మాణంలో గుణ శేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులతో గుణ శేఖర్ ఓ ట్రెండీ టాపిక్ మీద ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, సారా అర్జున్, నాసర్, రోహిత్, విష్ణుష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. శనివారం నాడు (మే 24) ఈ చిత్రం నుంచి 'ఫ్లై హై' అంటూ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏఎంబీలోని శరత్ సిటీ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.

'ఫ్లై హై' అంటూ సాగే ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. కాళ భైరవ అందించిన బాణీ ట్రెండీగా ఉంది. ఇక ఈ పాటను కాళ భైరవ, పృథ్వీ చంద్ర, గాయత్రి నటరాజన్ ఆలపించారు. ఈ పాట పిక్చరైజేషన్ చూస్తుంటే నేటి యూత్, మత్తులో మునగడం, నైట్ అవుట్స్, ఫ్రెండ్స్‌తో చిల్ అవ్వడం వంటి అంశాలను చూపించారు. యూత్‌కు ఇన్ స్టంట్ కిక్ ఇచ్చేలా ఈ పాటను గుణ శేఖర్ పిక్చరైజ్ చేసినట్టు కనిపిస్తోంది. సాంగ్ లాంచ్ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో

దర్శకుడు గుణ శేఖర్ మాట్లాడుతూ .. 'ఆడియెన్స్ చూపించే ఎనర్జీయే 'యుఫోరియా'. ఇదే ఎనర్జీ సినిమాలోనూ ఉంటుంది. ఈ 'ఫ్లై హై'లానే ఇంకో మూడు పాటలు ఉంటాయి. అన్నీ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. కాళ భైరవ అద్భుతమైన పాటలు ఇచ్చారు. కంప్లీట్ యూత్ ఫుల్ బ్యాక్ డ్రాప్‌తో ఈ మూవీని తీస్తున్నాను. మా హీరో విష్ణుష్, మా విలన్ పృథ్వీని అందరూ ఆశీర్వదించాలి. నా ఫ్యామిలీ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. మా పాటల్ని ఆదిత్య మ్యూజిక్ ద్వారా రిలీజ్ చేస్తున్నాం. ఆడియెన్స్‌ను ఏ మాత్రం నిరాశపర్చదని భావిస్తున్నాను. అందరికీ మా సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. నేను ఎప్పుడు ఏ సినిమా చేసినా ఒకే జానర్, ఒకే బ్యాక్ డ్రాప్‌లో ఉండవు. నాకు నచ్చిన కథల్ని ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిస్తూనే వచ్చాను. అలా చిరంజీవి గారితో'చూడాలని వుంది' అని చేసినా, ఎన్టీఆర్‌తో 'రామాయణం' చేసినా మహేష్ బాబుతో 'ఒక్కడు' చేసినా నన్ను ఆశీర్వదిస్తూ వచ్చారు. ఈ 'యుఫోరియా' కథను నేను, నా ఫ్యామిలీ చాలా నమ్మింది. అందుకే నేను ఈ మూవీని తీశాను. ఆడియెన్స్‌కి కూడా మా చిత్రం అందరికీ నచ్చుతుందని, ఆడియెన్స్‌ను మెప్పిస్తుందని చెబుతున్నా' అని అన్నారు.

నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ .. 'అందరికీ మా ఫస్ట్ సింగిల్ 'ఫ్లై హై' నచ్చిందని భావిస్తున్నాను. ఇంత మంచి పాటను ఇచ్చిన కాళ భైరవ గారికి థాంక్స్' అని అన్నారు.

కాళ భైరవ మాట్లాడుతూ .. ''ఫ్లై హై' పాట అందరికీ నచ్చుతుందని నేను కాన్ఫిడెంట్‌గా చెబుతున్నాను. ఇది అన్ని సినిమాల్లా నార్మల్‌గా ఉండదు. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. అందుకే నేను కూడా చాలా డిఫరెంట్ మ్యూజిక్ ఇచ్చేందుకు ట్రై చేశాను. ఇందులోని పాటలన్నీ నచ్చుతుంది. సినిమా కూడా అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

విష్ణుష్ గవిరెడ్డి మాట్లాడుతూ ..''ఫ్లై హై' సాంగ్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాం. ముందు ముందు ఇంకా మరిన్ని అప్డేట్లతో వస్తాం. మేం అంతా కలిసి ఓ మంచి సినిమాను చేశాం. అందరి సహకారం మా సినిమాకి ఉండాలి' అని అన్నారు.

పృథ్వీరాజ్ అడ్డాల మాట్లాడుతూ .. 'కాళ భైరవ అద్భుతమైన పాట ఇచ్చారు. 'ఫ్లై హై' పాట అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను' అని అన్నారు.

కొరియోగ్రాఫర్ ఈశ్వర్ మాట్లాడుతూ .. 'చాలా తక్కువ టైంలోనే గుణ శేఖర్ లాంటి దర్శకుడితో పని చేసే ఛాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఎంత ట్రెండీగా ఉంటుందో, కొత్తగా ఉంటుందో త్వరలోనే తెలుస్తుంది. 'ఫ్లై హై' సాంగ్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. విష్ణుశ్ రూపంలో మనకు కొత్త హీరో దొరికినట్టు అనిపిస్తుంది' అని అన్నారు.

నటీనటులు : భూమిక చావ్లా, సారా అర్జున్, నాసర్, రోహిత్, విష్ణుష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు తదితరులు

సాంకేతిక సిబ్బంది:
కథ, స్క్రీన్‌ప్లే & దర్శకత్వం: గుణశేఖర్
సమర్పణ: రాగిణి గుణ
నిర్మాత: నీలిమ గుణ
సంగీతం: కాల భైరవ
సినిమాటోగ్రాఫర్: ప్రవీణ్ కె పోతన్
ఎడిటర్: ప్రవీణ్ పూడి
డైలాగ్స్: నాగేంద్ర కాశి, కృష్ణ హరి
పీఆర్వో : వంశీ కాకా

సర్దార్ 2' నుంచి హీరో కార్తి పవర్ ఫుల్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సర్దార్ 2 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్ గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ

పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు.ఈ రోజు హీరో కార్తి బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కార్తి మ్యాసివ్ మిషన్ గన్ పట్టుకొని రగ్గడ్ లుక్ లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. సినిమాలో కార్తి క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా ఉండబోతోందో ఈ పోస్టర్ తెలియజేస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యుజ్ స్కేల్ లోతెరకెక్కతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్.విజయ్ వేలుకుట్టి ఎడిటర్. AP పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ఇండ్య గోల్డ్ - సిల్వర్ బార్ ఛాలెంజ్ లో సందడి చేసిన ఈషా రెబ్బ

హైదరాబాద్: నగరంలోని ప్రముఖ షాపింగ్ హబ్ శరత్ సిటీ మాల్ (AMB Mall కొండాపూర్)లో విండ్య గోల్డ్ (Viindya Gold) – సిల్వర్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ కు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఈషా రెబ్బ హాజరై సందడి చేశారు. మే 23న ప్రారంభమైన ఈ ఈవెంట్ 25వ తేదీ వరకు కొనసాగుతుంది.

ఈ సందర్భంగా హీరోయిన్ ఈషా రెబ్బ మాట్లాడుతూ, "బంగారం లాంటి వేడుక ఇది. ఈవెంట్ చాలా గ్రాండ్ గా కలర్ ఫుల్ గా ఉంది. ఈ తరహా వినూత్న ప్రోగ్రామ్స్ ప్రతి ఒక్కరికి మరిచిపోలేని అనుభూతినిస్తాయి. విండ్య గోల్డ్ వంటి నమ్మకమైన బ్రాండ్ నిర్వహిస్తుండటంతో మరింత విశ్వసనీయంగా అనిపిస్తోంది. విండ్య గోల్డ్ పర్చేజ్ ప్లాన్ భవిష్యత్ కు బంగారు భరోసా లాంటిది అని" అని అన్నారు. గోల్డ్ – సిల్వర్ బార్ ఛాలెంజ్‌లో సందర్శకులతో పాటు ఈషా రెబ్బ సందడి చేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గోల్డ్ – సిల్వర్ బార్ ఛాలెంజ్‌లో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఛాలెంజ్‌లో విజేతలకు బంగారు, వెండి నాణేలు బహుమతులుగా అందజేయడం ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆభరణాల్ని అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విండ్య గోల్డ్, ఈ కార్యక్రమం ద్వారా తమ బ్రాండ్ విశ్వసనీయతను మరింత బలోపేతం చేసింది. భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ-సిరీస్ ఫిల్మ్ "స్పిరిట్" లో హీరోయిన్ గా త్రిప్తి డిమ్రీ

పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌లతో దూసుకుపోతున్న రెబెల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలసి చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ "స్పిరిట్". యానిమల్ ఫేం త్రుప్తి డిమ్రీ ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా ఎంపికైనట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు.

యానిమల్ చిత్రంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న త్రుప్తి, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తో మళ్లీ పనిచేయడం పట్ల, అలాగే ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేయడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.దర్శకుడు సందీప్ రెడ్డి వంగా "స్పిరిట్" ను తొమ్మిది భాషల్లో విడుదల చేస్తామని అనౌన్స్ చేశారు. ఇది పాన్ వరల్డ్ విజన్ ని తెలియజేస్తోంది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ–సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, కృష్ణన్ కుమార్, మురాద్ ఖేతానీ నిర్మిస్తున్న ఈ చిత్రం, భారత సినిమా చరిత్రలోనే ఒక గొప్ప ప్రాజెక్టుగా నిలవనుంది.రెబెల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి క్రేజీ కాంబినేషన్ లో రాబోతున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేయబోతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756